# సూర్య

www.suryaa.com

బుధవారం 31, జనవరి 2024





## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలి



3లో

# సంవత్సరాలు గడిచినా సబ్సిడీ రాలే



2లో

- అధికారుల పర్యవేక్షణ కరువు
- టి.ఎస్ ఆయిల్ ఫెడ్ ,ఉద్యానవన శాఖల నుండి రైతుకు అందని మద్దతు
- మొక్కలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న టి.ఎస్ ఆయిల్ ఫెడ్ సంస్థ
- 26 మందికి బదులు 4గురితో సరి పెడుతున్న ఉద్యానవన శాఖ
- సబ్సిడీపై పొంతన లేని సమాదానాలు చెప్తున్న అధికారులు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** రైతన్నలను బాగు చేయాలని ప్రభుత్వాలు నానా ప్రయత్నాలు చేస్తుంటే, అధికారులు మాత్రం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అపహాస్యం చేస్తున్నారని. అకాల వర్షాలు, గాలి దుమారాలు, ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆలోచించిన ప్రభుత్వం ,ప్రకృతి వైపరీత్యాలు తట్టుకుంటూ,రైతులకు సిరులు కురిపించే పామాయిల్ సాగును ప్రోత్సహించడమే కాకుండా, అందుకనుగుణంగా ఫ్యాక్టరీల నిర్మాణం కూడా చేపట్టిందని.అటు ప్రభుత్వం మద్దతు ఉండడంతో రైతులు కూడా పామాయిల్ సాగుతో కోటీశ్వరులు కావచ్చని కలలు కన్నామని. ప్రకృతి వైపరీత్యాల మాట అలా ఉంచితే, అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపంతో కోటీశ్వరులు మాట పక్కన పెడితే, భారీగా పెట్టబడి పెట్టాల్సి రావడం,ప్రభుత్వం నుండి అందాల్సిన సబ్సిడీలు సంవత్సరాలు గడిచిన అందకపోవడం, కుంటి సాకులతో సగం సబ్సిడీలు అతి కొద్ది మంది రైతులకు మాత్రమే అందిస్తుడడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

## నిత్యవసర వస్తువుల స్టాక్ వివరాలను ప్రభుత్వ పోర్టల్ లో అప్లోడ్ చేయాలి



6లో జిల్లా కలెక్టర్ ప్రియాంక

# ఈ భూమి మాదే..



6లో

-1954 నుంచి యజమానులుగా మేమే ఉన్నాం

-18 ఎకరాల్లో ఒక్క సెంటు భూమి కూడా ఎవ్వరికీ అమ్మలేదు

-భూమికి సంబంధించిన -డాక్యుమెంట్లు.. రెవెన్యూ రికార్డులు అన్నీ ఉన్నాయి

-ఏజెన్సీ చట్టాలను అడ్డం పెట్టుకుని భూమిని కాజేయాలని చూస్తున్నారు

-కోర్టులో ఉన్న భూమిలో నిర్మాణాలు పనులు ఎలా చేపడతారు..?

-గొలుసుల వాళ్లవి అన్నీ లింకులే కొన్నవి, అమ్మినవి అన్నీ అవాస్తవాలే

-18 ఎకరాలపై సీతారాములు డేగ కన్ను..

-మాకే అమ్మారని కొందరు.. మేమే కొన్నామని మరికొందరు హైడ్రామా

-కల్లూరి సంజీవరావు కుమారులు కల్లూరి మల్లేష్, చంద్రమౌళి, ఆయన మనవళ్లు

## నూతన ఎస్సైని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:**–బదిలీపై నూతన ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తున్న బి.కొండలరావు ను మంగళవారం మండల కాంగ్రెస్ యువజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశి,శాలువాతో సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ యువజన నాయకులు రాయల రాము,అడపా అనిల్,కృష్ణ,నున్నా తారక రామారావు,వెంకటేశ్వరరావు, వారాల అజయ్ నాయకులు ఉన్నారు.

# పట్టుబడ్డ చాక్లెట్ గంజాయి

**ఖమ్మం సూర్య క్రైం న్యూస్ : ఖమ్మం** నగరంలోని కాల్వ ఒడ్డు లో ఆబ్కారీ జిల్లా టాస్క్ ఫోర్స్ (డిటీఎఫ్) సీఐ రేండ్ల విజయేందర్ బృందం ఆధ్వర్యంలో వెహికిల్స్ తనిఖీ చేస్తుండగా 3 కిలోల గంజాయి చాక్లెట్స్, 8 కిలోల ఎండు గంజాయి పట్టుకున్నారు. సీఐ విజయేందర్ తెలిపిన వివరాల ప్రకారం...



2లో

# సంవత్సరాలు గడిచినా సబ్సిడీ రాలే

మొదటిపేజీ తరువాయి

ఎకరాకు రూ.4200 సబ్సిడీ రావాల్సి ఉన్నా గత మూడు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా సబ్సిడీ అందలేదని, మొక్కలు నాటిన నుండి నేటి వరకు ఉద్యానవన శాఖ , టి ఎస్ ఆయిల్ ఫెడ్ సంస్థల నుండి అధికారులు తమ మొక్కల వైపు కన్నెత్తి చూడలేదని రైతులు ఆరోపిస్తున్నారు. పామాయిల్ మొక్కలు అందించేనాడు టీఎస్ ఆయిల్ ఫెడ్ వారు ఉద్యానవన శాఖ నుండి సబ్సిడీ ఇప్పించే బాధ్యత తమదేనంటూ చెప్పారని, కానీ నేడు ఆ రెండు శాఖల నుండి తమకు మద్దతు కరువైందని ఆవేదన చెందుతున్నారు. టీఎస్ ఆయిల్ ఫెడ్ ద్వారా తమకు మొక్కలు అందినా, మొక్కల పర్యవేక్షణ, సస్యరక్షణకు సంబంధించిన ఎటువంటి సలహాలు, సూచనలు తమకు అధికారులు అందించలేదని టీఎస్ ఆయిల్ ఫెడ్ తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### తాళ్ళూరి సత్యనారాయణ : తుంబూరు



20 ఎకరాలు పామాయిల్ సాగు చేస్తున్నానని, 2021 నుండి 2023 వరకు పలు దఫాలుగా మొక్కలు నేటి వరకు ఒక్క రూపాయి కూడా సబ్సిడీ రాలేదన్నారు.

### 26 కి బదులు 4గురితో సరి

ఉద్యానవనశాఖ పరిధిలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సుమారు 2,10,000 ఎకరాలలో ఉద్యానవన పంటలు సాగవుతున్నాయి. 8000ఎకరాలకు ఒక హార్టికల్చరల్ అధికారి విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అంటే 2 లక్షల పదివేల ఎకరాలకు 26 మంది హార్టికల్చరల్ అధికారులు ఉండాల్సి ఉండగా, కేవలం 4 అధికారులను మాత్రమే ఉద్యానవన శాఖ నియమించి చేతులు దులుపుకుంటుంది. 8 ఎకరాలు చూడాల్సిన అధికారులు సుమారు 52 వేల ఎకరాలను పర్యవేక్షించాల్సి రావడం, అవి కూడా సుదూర ప్రాంతాలు ఉండడంతో రైతులకు అధికారుల మధ్య సమన్వయ లోపం ఏర్పడుతుంది. ప్రైవేట్ ఆయిల్ కంపెనీలో ఫీల్డ్ ఆఫీసర్లు రైతులను కలుసుకుని మొక్క ఎదుగుదల, సస్యరక్షణ తదితర విషయాలను క్షుణ్ణంగా చెబుతున్న, ప్రభుత్వం ద్వారా జీతాలు పొంది ,అలవెన్సులు అందుకుంటున్న అధికారులు మాత్రం రైతులకు పంట గు సంబంధించిన సలహాలు సూచనలు అందించడం లేదనేది జగమెరిగిన సత్యం. ఒక రైతు మొక్క నాటిన నుండి అతనికి ప్రభుత్వం నుండి అందాల్సిన రాయితీలను, టీఎస్ ఆయిల్ ఫెడ్ నుండి వచ్చిన మొక్కల పనితీరును గమనించాల్సిన ఇరు శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురై ఆర్థికంగా నష్టపోతున్నారు.

### దేవగిరి అక్కిరెడ్డి : గౌరిగూడెం




4 ఎకరాలకు టి.ఎస్ ఆయిల్ ఫెడ్ నుండి 2021లో మొక్కలు తీసుకుని సాగు చేస్తున్నామని సబ్సిడీ రాలేదని,అధికారుల పర్యవేక్షణ అసలే లేదన్నారు.

ఇదే విషయంపై ఉద్యానవన శాఖ అధికారి వేణుని వివరణ కోరగా రాయితీలకు సంబంధించిన ఫైల్స్ కలెక్టర్ వద్ద ఉన్నాయని, త్వరలోనే రైతులకు సబ్సిడీ అందుతుందని తెలిపారు. రైతులకు అందుబాటు విషయంపై వివరణ కోరగా 12వేల ఎకరాలకు ఒక్కడినే అధికారినన్నారు. టీఎస్ ఆయిల్ ఫెడ్ అధికారిణిని వివరణ కోరగా సబ్సిడీ విషయం తమది కాదని ఉద్యానవన శాఖదన్నారు. ఫిల్డ్ ఆఫిసర్లు ఇక నుండి ఫీల్డ్ విజిట్ చేస్తారని తెలిపారు.

### ఆళ్ల నాగేశ్వరరావు : సదాశివునిపాలెం



మూడు ఎకరాలలో టి.ఎస్ ఆయిల్ ఫెడ్ నుండి 2021లో మొక్కలు తీసుకుని సాగు చేస్తున్నామని ,ఒక్క రూపాయి సబ్సిడి తనకు అందలేదని, అధికారులు కూడా తోటని పరిశీలించలేదన్నారు.





# పట్టుబడ్డ చాక్లెట్ గంజాయి

మొదటిపేజీ తరువాయి

కాల్వ ఒడ్డు లో ఔరంగబాద్, మహారాష్ట్ర ల నుంచి వచ్చిన ఇద్దరు మహిళలు రాఖీగణేష్ చౌహన్,బాలి వసంత్ సలుంకే అనుమానాస్పదంగా కనిపించగా వారి బ్యాగులు సోదాలు చేశారు.సోదాల్లో గంజాయి దొరికినట్లు తెలిపారు.నిందితులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.ఈ తనిఖీలో ఎస్సై లు అచ్చారావు, నాగేశ్వరరావు, విశ్వనాథ్,కానిస్టేబుల్ నరేష్ పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

### ప్రజా సమస్యలపై తక్షణ పరిష్కారం

### పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ ఆసుపత్రులు ఆకస్మిక తనిఖీ

### పాలనలో దూసుకుపోతున్న మహిళ నేత

### ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఎమ్మెల్యే బాధ్యతలను తనదైన ప్రత్యేక శైలిలో పాలనపై పట్టు సాధిస్తూ దూసుకుపోతున్నారు. ప్రతినిత్యం నియోజకవర్గ నుండి తన కార్యాలయానికి గ వివిధ సమస్యలపై గ్రామాల నుండి వస్తున్న ప్రజలను కలుస్తూ వారి సమస్యల విని వినతి పత్రాలు స్వీకరిస్తూ తక్షణమే సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృద్ధి పాలనలో ముందుకు సాగుతున్నారు. ప్రజల వద్దకే పాలనగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాన్ని అనుసరిస్తూ నియోజకవర్గంలో ప్రతి మండలంలో పర్యటిస్తూ ప్రజల సమస్యల తెలుసుకొని పరిష్కరిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, సంక్షేమ హాస్టల్స్, పాఠశాలలను, వివిధ శాఖలను సందర్శించి పనితీరుని పరిశీలించి పలు సమస్యలపట్ల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఎమ్మెల్యేగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం పెనుబల్లి మండలంలో ఎమ్మెల్యే రాగమయి పర్యటించారు.

### అడవి మల్లెల గురుకుల పాఠశాల తనిఖీ

అడవి మల్లెల గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతిగదులను, లైబ్రరీని, బుక్ స్టాల్ లను పరిశీలించారు. హాస్టల్లోని వంటశాలను భోజన సదుపాయాలను స్వయంగా రుచి చూసి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల సమస్యలపై ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి వినతులను సానుకూలంగా స్పందించారు. చాలా చాలా సమస్యలు పరిష్కారం దిశగా ఆలోచన చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. హాస్టల్, పాఠశాల వసతులను విద్యార్థునులను అడిగి తెలుసుకుని విద్యలో రాణించి బాలికలు ఉన్నత పదవులు పొందాలని సూచించారు.

### లంక సాగర్ పిహెచ్సి తనిఖీ

లంక సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే రాగమయి సందర్శించి ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. ఓపీలను, ఇన్ పేషెంట్లను, ప్రసూతు సంఖ్యను పంచే విధంగా పనిచేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్యురాలిగా పలు సూచనలను సలహాలను తెలియజేశారు. సూరయ్య బంజర తండాలో నూతనంగా నిర్మిస్తున్న అభయాజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి నవగ్రహాల ప్రతిష్టకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మాలోవత్ రాధాకృష్ణ, మిట్టపల్లి కిరణ్ కుమార్, దొంతు మాధవరావు, వంగా దామోదర్ రావు, ఎడ్ల వెంకటేశ్వరావు, చీకటి చిన్న నరసింహారావు,మేకతొట్టి కాంతయ్య, కేలవత్ సురేష్, గుంట్రూ శ్రీను, వేముల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో ఓటరు జాబితాను వంద శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలి..




**ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి 30:** జిల్లాలో ఓటర్ జాబితాను వంద శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు, చీఫ్ రేషనింగ్ అధికారిణి, హైదరాబాద్ బి. బాల మాయాదేవి అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి, ఎస్ఎస్ఆర్-2024 కు సంబంధించి ఓటరు జాబితా రూపకల్పనపై ఆర్వోలు, ఏఆర్వోలతో జిల్లా ఎలక్టోరల్ పరిశీలకులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, ఎస్ఎస్ఆర్-2024 ప్రక్రియలో ప్రతి అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ, డేమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీ ల విషయమై యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ, సూచించిన కాలపరిమితి తో ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల జిల్లాలో ఓటింగ్ శాతం చాలా బాగా జరిగిందని, మంచి ఓటరు జాబితా రూపొందించి ఎన్నికలు విజయంతంగా చేపట్టిన జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల అధికారులను ఎలక్టోరల్ రోల్ పరిశీలకులు అభినందించారు. సమీక్షలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ జిల్లాలో చేపడుతున్న ఎస్ఎస్ఆర్-2024 ప్రక్రియపై పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18-19 సంవత్సరాల వయస్సు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటరుగా నమోదులు చేయించినట్లు తెలిపారు. ఓటరు జాబితాలో సుమోటోగా సవరణలు చేశామన్నారు. ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్ ఓటర్ల విషయంలో ఫారం-7 ద్వారా దరఖాస్తులు స్వీకరించామన్నారు. జాబితాపై అభ్యంతరాలు స్వీకరించామని, తనిఖీలు జరుగుచున్నవని ఆయన తెలిపారు. 31 పోలింగ్ కేంద్రాల పేరు మార్పుకు ప్రతిపాదనలు సమర్పించామన్నారు.ఇపీ రేషియో 699 గా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ 10 నవంబర్, 2023 వరకు అప్డేట్ అయిన దరఖాస్తుదారులకు చేపట్టినట్లు, అసెంబ్లీ ఎన్నికల తర్వాత దరఖాస్తుదారులకు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. 100 సంవత్సరాల పైబడి వయస్సు గల ఓటర్ల విషయమై క్షేత్ర తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్ఎస్ఆర్ కార్యాచరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం, జిల్లా స్థాయిలో ప్రతి గురువారం సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. స్వీప్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు, కళాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. గత పబ్లికేషన్ నుండి ఈ నెల 6న డ్రాఫ్ట్ పబ్లికేషన్ వరకు 3073 ఓటర్లు చేరగా, 3037 మంది తొలగింపులు చేసినట్లు, డ్రాఫ్ట్ పబ్లికేషన్ ప్రకారం 1216832 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన అన్నారు. 26782 మంది పిడబ్ల్యుడి, 18588 మంది సీనియర్ సిటిజెన్ ఓటర్లు ఉన్నారన్నారు. ఈ నెల 20, 21 తేదీల్లో చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో 1196 ఫారం-6, 413 ఫారం-7, 2374 ఫారం-8, మొత్తంగా 3983 దరఖాస్తులు వచ్చాయన్నారు. 10 నవంబర్, 2023 నుండి 24 జనవరి, 2024 వరకు 77582 దరఖాస్తులు రాగా, 66258 దరఖాస్తులు పరిష్కరించగా, 11324 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పూర్తి పారదర్శకంగా ఓటరు జాబితా రూపకల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, వైరా, మధిర, సత్తుపల్లి మండల తహశీల్దార్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగసూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ ఫౌండేషన్ గంట నాగేశ్వరావుకి ఘన సన్మానం

## ఫ్రీ సర్వీసుతో అందరి మనస్సును గెలిచిన గంట నాగేశ్వరరావు తన సేవలకు ప్రైడ్ ఆఫ్ భారత్ నేషనల్ అవార్డు




**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:**
పేదలకు, గర్భిణీలకు వృద్దులకు తన వంతుగా సేవలందిస్తున్న గంట నాగేశ్వరరావు అందరి మనుషులను పొందుతూ ముందుకెళుతున్నారు. మండల పరిదిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గంట నాగేశ్వరరావు అక్షయ హెల్పింగ్ చేయూత సర్వీసు తనకు తాను స్థాపించుకున్నాడు. అప్పటి నుంచి అయన అందిస్తున్న అనేక సేవలను గుర్తించిన హైదారాబాదు స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఎన్జీవో చైర్మన్ డాక్టర్ లయన్ ఆకుల రమేష్ అధ్వర్యంలో హైదరాబాదులోని ఆర్టీసీ క్రాస్ రోడ్ సిటీ కల్చర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగేశ్వరరావుకి గౌరవ ప్రైడ్ ఆఫ్ భారత్ నేషనల్ అవార్డు, మెడల్ లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఎన్జీవో చైర్మన్ డాక్టర్ లయన్ ఆకుల రమేష్ మాట్లాడుతూ నాగేశ్వరావు సోషల్ వర్కర్ తో పాటు 45 సార్లు రక్తదానం చేయటం చాలా గొప్పవిషయం అలా చేయటానికి గొప్ప మనస్సు కూడా ఉండలాన్నారు. అంతే కాకుండా గత నాలుగైదు సంవత్సరాల నుండి గర్భిణీ స్త్రీలకు, వికలాంగులకు, ఫ్రీ ఆటో సర్వీసు చేస్తూ, సోషల్ యాక్టివేట్ ప్రోగ్రాం లో పాల్గొంటూ పేషెంట్లకు తన వంతు సహాయంగా చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ గంట నాగేశ్వరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి గర్భిణీ స్త్రీలకు వికలాంగులకు, ఆటో ఫ్రీ సర్వీస్ చేస్తూ అదే విధంగా పేషెంట్లకు బ్లడ్ డొనేట్ చేస్తూ, వివిధ స్వచ్ఛంద సేవ కార్యక్రమాలను చేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే పూర్తి సర్వీసెస్ సొసైటీ చైర్మన్ ఎన్జీవో ఫౌండర్ డాక్టర్ లైన్ ఆకుల రమేష్ నా సేవలను గుర్తించి నాకు ప్రైడ్ ఆఫ్ భారత నేషనల్ అవార్డు అందించినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాని నా వంతు సహాయంగా నేను సేవలు చేస్తూనే ఉంటాను నాకంటూ కొంతమంది దాతలు ముందుకు వచ్చి నాకు సహకరిస్తే పేదవాళ్లకు అనాధలకు మరి ఎన్నో కార్యక్రమాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాదయ్య గౌడ్, గంజి నరసింహారావు, బెల్లం భరత్, డాక్టర్ ఆర్ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని ఆరెంపుల గ్రా మ పంచాయతీ పాలకవర్గ బాధ్యతలు నేటితో ముగియనుండడం తో వీడ్కోలు సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పేరుమలపల్లి మోహన్ రావు, మండల కో- ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, కాంగ్రెస్ నాయకులు చింతమల్ల రవి, వల్లూరి పట్టాభి, బిఆర్ఎస్ నాయకులు చుంచు నారాయణ, జానకి రాములు మాట్లాడుతూ పాలకవర్గం పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడిపించిన పాలకవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. సర్పంచ్ చింతమల్ల పద్మమాట్లాడుతూ... గ్రామ పంచాయతీ సమావేశాలలో నిర్ణయాలకు ఏకగ్రీవం ఆమోదించిన పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకృతి వనం, నర్సరీ , పల్లె పకృతి వనం, క్రిమిటోరియా, డంపింగ్ యార్డ్, సిసి రోడ్లు ఏర్పాటు చేసుకున్నామని, ప్రతి ఇంటికి నిరంతరాయంగా గా తాగు నీరు అందించామని గ్రామాన్ని సర్వతో ముఖంగా అభివృద్ధి పథం లో నడపడానికి తోడ్పడిన కార్యదర్శి రావూరి శివకు . వార్డు సభ్యులను కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి సతీష్, పాలకవర్గ సభ్యులు లు వల్లూరి సీతారామ్ రెడ్డి, గుండె స్వరూప, షేక్ జానీ మియా, బాలకృష్ణ, నారమ్మ, సుహాసిని, రజిత, రామచంద్రయ్య, ధనలక్ష్మి లను సన్మానించారు ఈ కార్యక్రమంలో పుప్పాల నారాయణ పాల్గొన్నారు




# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలి

## మహాత్మునికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను, ప్రాణ త్యాగాలను స్మరించుకుని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని జిల్లా అధికారులతో కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్ నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పోలీస్ కమీషనర్ సునీల్ దత్, జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకుముందు కలెక్టర్, పోలీస్ కమీషనర్ లు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యంలో మహాత్మా గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని, గాంధీజీ స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేని వని, వారి ఆశయాలను, విలువలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఆదర్శవంతంగా ముందుకు నడవాలని అధికారులతో అన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న మనం స్వాతంత్ర్య సమ-రయోధులను ఆదర్శంగా తీసుకొని విధుల పట్ల నిజాయితీ, నిబద్ధతతో, అంకితభావం కలిగి ఉండి, సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా మన ప్రాంతానికి, ప్రభుత్వానికి, మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఫిబ్రవరి 3న నిర్వహించే మెగా జాబ్ మేళా ను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మెగా జాబ్ మేళా కు సంబంధించి పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ పటేల్ స్టేడియంలో చేపట్టబోయే మెగా జాబ్ మేళా ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవనున్నట్లు తెలిపారు. 65 కి పైగా కంపెనీలు ఈ మెగా జాబ్ మేళా లో భాగస్వామ్యం అవనున్నట్లు, 5 వేలకు పైగా ఉద్యోగాలకు నియామకం చేసుకోనున్నట్లు, నిరుద్యోగ యువతకు ఇది ఒక సువర్ణావకాశమని కలెక్టర్ అన్నారు. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి, 10వ తరగతి, ఇంటర్, బిఎ, బిఎస్సి, బికాం డిగ్రీ, పీజీ అన్ని విభాగాల, డిప్లొమా అన్ని విభాగాల, బీఫార్మా అన్ని విభాగాల, ఎంఫార్మా, హోటల్ మేనేజ్మెంట్ అన్ని విభాగాల, డ్రైవర్స్, బి.ఇ., బి.టెక్., ఎం.టెక్. అన్ని విభాగాల, ఎంబీఏ, ఎంసీఏ, ఎంసీఎస్ అన్ని విభాగాల ఉత్తీర్ణత కలిగిన వారు ఈ మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని ఆయన అన్నారు. అభ్యర్థులు %ష్ట్రజూం://టశీతీఎం.ష్ట్రవశ్రీవ/ఖఔన1బశీ5జూశీ6=తీ3ణ%6 వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, హెల్ప్ లైన్ నెంబర్లు 8886711991, 9642333668 సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ వెంకటేష్ ఎస్ హెచ్ ఓ గా భాధ్యతలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
విఎం బంజర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ గా ఎస్ఐ కరి వెంకటేష్ మంగళవారం భాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా ప్రస్తుత ఎస్హెచ్ఓ జి. సూరజ్ బదిలీ పై ఖమ్మం విఆర్ కు కేటాయిచడంతో ఆయన స్థానంలో సిఐ హనొక్ ను కలిసి ఎస్సై వెంకటేష్ భాధ్యతలు స్వీకరించారు. గతంలో కల్లూరు లో ఎస్ఐ గా పని చేసిన వెంకటేష్ పెనుబల్లి మండల ప్రజలకు సుపరిచితులు. నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అందరికి ఆదర్శం గాంధీ సిద్ధాంతం: ఎం.ఎల్.ఏ డా.మట్టా

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
అహింసా,సత్యాగ్రహాలను ఆయుదాలుగా మలచుకున్న జాతిపిత గాంధీ సిద్దాంతం అందరికి ఆదర్శమని ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఎం.ఎల్.ఏ మట్టా క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస సత్యాగ్రహాలే ఆయుధాలుగా భారతావనికి స్వేచ్ఛా స్వతంత్రాన్ని ప్రసాదించిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో నున్నా రామకృష్ణ,పసుమర్తి చందర్ రావు,చల్లగుళ్ళ నర్సింహారావు,నారాయణవరపు శ్రీనివాసరావు, దేవగిరి అక్కిరెడ్డి, చింతల వెంకటరెడ్డి,మోరంపూడి జగన్, కమల్ పాషా,శివ వేణు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు,పాల్గొన్నారు.



# స్టాఫ్ నర్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటిన రత్నకుమారి

## రాష్ట్రస్థాయిలో 67 వ ర్యాంకు

## భద్రాద్రి జోన్ లో మొదటి ర్యాంకు

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన స్టాఫ్ నర్స్ ఫలితాల్లో మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన కొనకంచి రత్నకుమారి రాష్ట్రస్థాయిలో 67 వ ర్యాంకు ను సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జోన్ పరిధిలో ప్రథమ స్థానంలో నిలిచింది. గత బిఅర్ఎస్ ప్రభుత్వం డిసెంబర్ నెలలో నోటిఫికేషన్ జారీ చేసింది ఈ ఏడాది ఆగస్టు నెలలో స్టాఫ్ నర్స్ పోస్టులకు పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్ష ను నిర్వహించగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేల మంది పరీక్ష హాజరయ్యారు. తదంతరం ఎలక్షన్ కోడ్ అమలు కావడంతో ప్రభుత్వం ఫలితాలను నిలిపివేసింది. సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం స్టాఫ్ నర్స్ ఫలితాలను విడుదల చేసి అభ్యర్థులు జాబితాను ప్రకటించింది. ఈ కొనకంచి రత్నకుమారి తన ప్రతిభ ను చాటి కొలువును సాధించింది. రత్నకుమారి ప్రస్తుతం మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తుంది. స్టాఫ్ నర్స్ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 67వ, భద్రాద్రి జోనల్ లో ప్రథమ ర్యాంక్ లో నిలిచిన కొనకంచి రత్నకుమారిని ఉప ముఖ్యమంత్రి మధిర ఎమ్మెల్యేమల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి



దుర్గారావు, జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్, చొప్పకట్లపాలెం సర్పంచ్ సుబ్బారావు, ప్రజాప్రతినిధులు , వివిధ పార్టీల ముఖ్య నాయకులు, అధికారులు అభినందనలు తెలిపారు.

# పెద్ద మనస్సు చాటుకున్న వందనపు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**
ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు వందనపు సత్యనారాయణ పెద్ద మనస్సు చాటుకున్నారు. ఇండియన్ గ్యాస్ లో డెలివరీ బాయ్ గా పని చేస్తున్న జొన్నలగడ్డ శ్రీకాంత్ గత కొద్ది కాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి ముగ్గురు బాలికలు ఉండటంతో ఆ కుటుంబానికి బాసటగా నిలవాలని ఇండియన్ గ్యాస్ యజమాని వందనపు సత్యనారాయణ, కోటగిరి సుధాకర్ బాబు ముందుకొచ్చారు.మంగళవారం రూ.45 వేల ఆర్థిక సాయాన్ని మృతుని భార్య,పిల్లలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు చందర్ రావు, గ్యాస్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

**పూలమాల వేసి నివాళ్ళులర్పించిన కూసంపూడి,కొత్తూరు,వనమా**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని సండ్ర క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మాగాంధీ కార్యాచరణ ఆదర్శనీయమని స్మరిస్తూ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా వాసు, టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఫీ, టౌన్ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మల్లూరి అంకమరాజు, కౌన్సిలర్లు దేవరపల్లి ప్రవీణ్, మారుతి సూరిబాబు, గుండ్ర రఘు, టౌన్ బిఆర్ఎస్ పార్టీ యూత్



అధ్యక్షులు వల్లభనేని పవన్, నాయకులు నరుకుళ్ళ శ్రీనివాసరావు, మాధురి మధు, మేకల నరసింహారావు, బెల్లంకొండ రాము, షేక్ అబ్దుల్లా, నడ్డి అనందరావు, మాదార్, మరికంటి శ్రీను, జగన్మోహన్ రావు, సోషల్ మీడియా వినుకొండ వెంకటేశ్వరరావు తదితులున్నారు.

# బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన పొట్లాలు,పండ్లు పంపిణీ .



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం నగరంలోని జహీర్ పుర గుట్టల బజార్ లో ఉన్న కన్యకపరమేశ్వరి ఆలయం వద్ద మంగళవారం భిక్షాటన చేసే వారికి బాలు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ చేరుకుపల్లి బాలు భోజన పోట్లాలు,పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి ఔదార్యం చాటుకున్నారు.ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా ఆనాధలకు, వికలాంగులకు సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు కుక్కల ప్రవళిక,కాటికాపరి జాంబవంతుడు సొసైటీ సభ్యులు పంది వేణు,కె.సైదులు, పడిశాల వీరస్వామి,కె.కాశయ్య,గట్టికొండ చుక్కయ్య పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రశాంతి హాస్పిటల్, మీనాక్షి కంటి హాస్పిటల్ , వారి మండల పాస్టర్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:**
ముదిగొండ మండల పరిధిలోని ఎస్సీ కాలనీ వద్ద మండల పాస్టర్ల సాకారంతో ఖమ్మం ప్రశాంతి హాస్పటల్, మీనాక్షి కంటి హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్వో వై.రామారావు ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్.కేసోజు భరత్ బాబు,శ్రీధర్ గౌడ్, చలసాని శ్రావణి, స్పెషలిస్ట్ లు పాల్గొని రోగులను, కంటి చూపు తగ్గి ఇబ్బందులు పడుతున్న వారిని పరీక్షించారు.ఈ సందర్భంగా కల్వరి మాట వ్యవస్థాపకుడు అబ్రహం, పాస్టర్ల సహకారంతో మధిర నియోజక వర్గ అధ్యక్షుడు వి.దావీదు, పి.జే.శామ్యూల్ .కే. జయపాలు ,వి ఎజ్రా మాట్లాడుతూ గ్రామాలలో మేము చేస్తున్న సేవా కార్యక్రమాల్లో మాతోపాటు ఉచితంగా వైద్య సేవలు వైద్య పరీక్షలు అందిస్తున్న ప్రశాంతి హాస్పిటల్, మరియు మీనాక్షి కంటి ఆసుపత్రి, ఖమ్మం డాక్టర్ల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శిబిరంలో కొంతమంది రోగులను పరీక్షించి వారికి బిపి షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ చేసి తగిన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం డాక్టర్.కేసోజు భరత్ బాబు,శ్రీధర్ గౌడ్, చలసాని శ్రావణి, అబ్రహం మధిర నియోజక వర్గ అధ్యక్షుడు వి.దావీదు, పి.జే.శామ్యూల్ .కే. జయపాలు ,వి ఎజ్రా, కాంగ్రెస్ నాయకులు ఉసికెల రమేష్, దొంతు ఉపేందర్,వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**కల్లూరు సూర్య న్యూస్ జనవరి (30) :**
మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలోని స్థానిక డిల్లీ పబ్లిక్ పాటశాల నందు మంగళవారం వినూత్నంగా ప్రారంభించిన నెక్స్ట్ లెవెల్ నాలెడ్జ్ ఎక్స్పో అనే కార్యక్రమంలో బాగంగా, కొంతమంది విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయులు బృందం ప్రాథమిక పాటశాలను సందర్శించి అక్కడ విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్, గణితము,సైన్స్, పుస్తకాల యందు వివిధ రకాల పాఠ్యాంశాలనీ వినూత్న పద్ధతిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోధించి తదుపరి వారికి కాంపిటీషన్ పెట్టి విజేతలకు వారు బహుమతులు ప్రధానం చేశారు. అందులో భాగంగా నారాయణపురం మాజీ ఎంపీటీసీ సభ్యులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మండల ప్రాథమిక పాటశాల ప్రధానోపాధ్యాయులు వంగా రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరరావు ఢిల్లీ పబ్లిక్ పాటశాల ట్రస్ట్ సభ్యులు పన్నీరు జగన్మోహన్ రెడ్డి, పన్నీరు యోగనంద రెడ్డి, కడారి వినీత రెడ్డి వీరు ముగ్గురు పాఠశాల అభివృద్ధి కొరకు రూ, పదివేల రూపాయలను వితరణ చేశారని వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న, ఉపాధ్యాయులు కల్పన, నుపూర్ పాల్గొని విద్యార్థులతో అనేక విషయాల గురించి అవగాహన కల్పించారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం, జనవరి 30:**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రహదారి భద్రత కార్యక్రమాలపై డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. క్షేత్ర అధికారులకు ఇంటిగ్రేటెడ్ రోడ్ ఆక్సిడెంట్ డాటా బేస్ పై శిక్షణ ఇవ్వాలన్నారు. కూడళ్ల విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలోని నేషనల్ హైవే పోనూ మిగులు రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్తగా చేపట్టిన హైవే ప్రాజెక్టుల వద్ద హెచ్చరిక బోర్డులు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్ల కిరువైపులా ఆక్రమణల తొలగింపు చేయాలన్నారు. నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర ప్రభుత్వ ఆసుపత్రిల్లో ఉన్న వైద్యులు, వైద్య సదుపాయాల గురించి పోలీస్, ఇతర







శాఖలకు అవగాహన కల్పించి, అత్యవసర సమయాల్లో వినియోగించు కొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్కూల్, కళాశాల పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సోలార్ బ్లింకర్లు, రోడ్డు భద్రతా సంబంధ పనులు పూర్తి చేయాలన్నారు. బ్లాక్ స్పాట్ ల వద్ద భద్రత పై చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లను ఆక్రమించుకొని, ధాన్యం, మిర్చి తదితర పంటలను ఆరబోసుకుంటున్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేజ్ వీల్స్ లతో రోడ్లు ధ్వంసం అవుతునట్లు, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించి, కేజ్ వీల్ తో రోడ్లపై తిరిగే వాహనాలను సీజ్ చేయాలన్నారు. జిల్లా రోడ్ సేఫ్టీ కార్యాచరణ అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, జంక్షన్ల అభివృద్ధి పై పోలీస్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 2023 సంవత్సరంలో 773 ప్రమాదాలు జరగగా, 249 మరణాలు సంభవించాయన్నారు. ప్రమాదం జరగగానే పోలీస్, రవాణా, వైద్య, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ప్రమాద స్థలికి చేరుకొని, ప్రమాదాలకు కారణాలపై విచారణ చేయాలన్నారు. మలుపుల వద్ద సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. హైవే రహదారుల అభివృద్ధికి నేషనల్ హైవే అధికారులు, ఎసిపిలు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ కె. శ్యామ్ ప్రసాద్, డిసిహెచ్ఓ డా. వెంకటేశ్వర్లు, జిల్లా రవాణాధికారి గౌస్ పాషా, డిపిఓ హరికిషన్, ఏఎస్పీలు గణేష్, బస్వారెడ్డి, టీఎస్ ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్, నేషనల్ హైవే, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ చలానాలకు ఈనెల 31 లాస్ట్ డేట్

- 80 శాతం తగ్గింపు ను సద్వినియోగం చేసుకోండి
-వాహనదారుడు అన్ని పేపర్లను దగ్గర ఉంచుకోవాలి
- ట్రాఫిక్ రూల్స్ పాటించి విధిగా హెల్మెట్ ధరించాలి
-ఇల్లందు సీఐ టీ. కరుణాకర్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**–ఈనెల 31 వరకు పెండింగ్లో ఉన్న అన్ని చలానాలను 80 శాతం తగ్గింపుతో కట్టుకోవచ్చని ఇల్లందు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ. కరుణాకర్ తెలిపారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా నిర్వహించిన వెహికల్ చెక్ అప్ లో ఆయన పాల్గొని నెంబర్ ప్లేట్ లేని, అధిక చలానాలు గల వాహనాలను పట్టుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాల పై ఉన్న చలానాలను ఈనెల 31వ తేదీ లోపు 80% తగ్గింపుతో కట్టుకోవడానికి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, విధిగా హెల్మెట్ ధరించి ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. చట్టాన్ని ధిక్కరించి నేరాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

## ఎలక్ట్రీషియన్లు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలి

– ఎస్. ఆనంద్వేల్ డిఎంఎస్ (ఎలక్ట్రికల్) హైదరాబాద్




ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– విద్యుత్ పరికరాలపై పనిచేసే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని ఆనంద్వేల్ అన్నారు. స్థానిక వైసిఓఏ క్లబ్లో మంగళవారం జరిగిన విద్యుత్ భద్రతపై ఏరియా అధికారులకు, సూపర్వైజర్లకు, ట్రేడ్ పర్సన్ లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు విషయాలు తెలియజేశారు. సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరు నాకు ఏమి ప్రమాదం జరగవద్దు అదేవిధంగా నా తోటి వారికి కూడా ఏమీ కావద్దు అనే నినాదంతో రక్షణ పరికరాలను ధరించి విధులు నిర్వర్తించాలని సూచించారు. ఏదైనా పని మొదలుపెట్టిన తర్వాత ఆ పని పూర్తి చేసే వరకు వేరే పనులు చేయకూడదని, సూపర్వైజర్లు, అధికారులు పని పెట్టే మొదలుపెట్టేముందు ఆ పని గురించి వారికి చాలా స్పష్టంగా తెలిసి ఉండాలని, షట్ డౌన్ ప్రొసీజర్ పాటించాలని, ల్యాగౌట్, ట్యాగౌట్ సిస్టమ్ లను పాటించాలని, హెచ్టి లైన్ ల పై పని చేసే సూపర్వైజర్లు పని స్థలాలను వదిలి ఎటు వెళ్ళకూడదని, ప్రతి ఒక్కరు జీరో ప్రమాదాల సింగరేణి కొరకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అధ్యక్షత వహించగా ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, వివిధ భాగాల విభాగాల అధిపతులు విజయ శేఖర్ బాబు, కిష్టాపర్ ,ఏరియా ప్రాజెక్ట్ ఇంజనీర్లు శివశంకర్, చిన్నయ్య, జెకె మేనేజర్ పులి పూర్ణచందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ఇంజనీర్లు పవన్ కుమార్,నాగ శేషు, శ్రీనివాసరావు ఇతర సూపర్వైజర్లు ట్రేడ్ పర్సన్లు పాల్గొన్నారు.

### పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

–గాంధీజీ అనుసరించిన మార్గాన్ని ప్రతి ఒక్కరు పాటించాలి

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా మంగళవారం గాంధీజీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, నాగ సీతారాములు, పెద్దబాబు, భాగం మోహన్ రావు, చీకటి కార్తీక్, సుందర్లాల్ కోరి, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, అయూబ్ ఖాన్, గౌస్, పూనెం శీను,



### సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నుండి సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపంథా) పార్టీలో చేరికలు.

-పార్టీ రాష్ట్ర నేతలు గుమ్మడి, రాయల, నాయిని.



–గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని పోతిరెడ్డిగూడెం గ్రామంలో 21 కుటుంబాలు, 60 మంది ప్రజలు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నుండి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపందా) పార్టీలో మంగళవారం చేరారు. పోతిరెడ్డిగూడెం గ్రామ సీనియర్ నాయకులు పూనెం లక్ష్మయ్య, వూకె శ్రావణ్, ఈసం లక్ష్మీనారాయణ, పూనెం చలపతిరావు, పూనెం ప్రభాకర్, వాగబోయిన సారయ్య, వాగబోయిన మోహన్ రావు, ఊకే వెంకన్న, మోకాళ్ళ పోతయ్య, పూనెం అలివేందర్, ఈసం చిన్న నారాయణ, ఈసం నర్సింహారావు, ఎట్టి నర్సయ్య, వాగబోయిన శ్రీను, అరెం చంద్రయ్య,అరెం మంగయ్య, పూనెం పుష్పలత, మోకాళ్ళ లక్ష్మయ్య, వాగబోయిన శ్రీవేణి, ఈసం ప్రభాకర్, మోకాళ్ళ స్వాతి, మోకాళ్ళ సునీత లను సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజాపందా) పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గుండాల మండల పరిధిలోనే ఎంతో అనుభవం కలిగిన ఈ గ్రామ ప్రజలు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) లో చేరడం వర్గ పోరాటాల నిర్మాణ బలోపేతానికి ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య, రాయల చంద్రశేఖర్, నాయిని రాజు లు మాట్లాడుతూ దేశంలో పేదలు మరింత పేదలుగా మారుతున్నారని, ధనవంతులు మరింత ధనవంతులు అవుతున్నారని దీనికి కారణం పెట్టుబడి దారి సమాజం అన్నారు. నిరుద్యోగం, అణిచివేత ఒకవైపు ఉంటే సంపద గుట్టలు, గుట్టలుగా మరోవైపు ప్రోగు అవుతుందన్నారు. మూఢనమ్మకాలు, కుల, మత, ప్రాంతీయ వివక్షలను పాలకులు పెంచి పోషిస్తున్నారని, శ్రామిక వర్గం సంగటితం కావలసిన అవసరం ఉందన్నారు. వర్గ పోరాటాలు నిర్వహించాల్సిన పార్టీలు, శక్తులు ,వ్యక్తులు సంఘటితం కావాలని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉండే విప్లవ పార్టీలు కలిసి ఉండవలసిన అవసరం గుర్తించి, సిపిఐ(ఎంఎల్) ప్రజా పందా, సిపిఐ(ఎంఎల్) ఆర్ ఐ, పిసి సి సిపిఐ (ఎంఎల్) పార్టీలు విలీనం అవ్వాలని నిర్ణయించుకొని విలీన భారీ బహిరంగ సభ 2024 మార్చి 3 తేదీన ఖమ్మం జిల్లా కేంద్రంలో 20వేల మందితో నిర్వహిస్తున్నామని తెలిపారు. మార్చి 4, 5 తేదీలలో జాతీయ మహాసభలు 300 మంది ప్రతినిధులతో ఖమ్మం పట్టణంలో జరుగుతాయని వారన్నారు. ఈ సభల విజయవంతానికి ప్రజలు భారీగా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాప్రందా) ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, పార్టీ జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్, మాచర్ల సత్యం, పార్టీ డివిజన్, మండల నాయకులు ఆవుల కిరణ్, పాయం వెంకన్న, బోర్ర వెంకన్న, మోకాళ్ళ ఆజాద్, యనగంటి గణేష్,పూనెం మంగయ్య, తెల్లం రాజు, సనప కుమార్, కోడూరి జగన్, ఈసం కృష్ణ, ఈసం సమ్మయ్య, ఈసం సింగన్న, మోకాళ్ళ పాపారావు, కుంజ నరేష్, పూనెం కృష్ణ, గట్టి సురేష్, పూనెం సతీష్, పూనెం సుధాకర్, ధరావత్ వాగ్యా, ధరావత్ మోహన్, లూనావత్ శంకర్, గుండాల మాజీ ఉపసర్పంచ్ ధరావత్ ఆల్యా, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర ఎనలేనిదని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉండాలని, ఆయనను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల కార్యదర్శి దారా ప్రవీణ్, కోశాధికారి ధారా ప్రదీప్, సంఘం సభ్యులు జంగాల శ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు, వనమా శ్రీను, కొత్తగుండ్ల సీతయ్య, కేశెట్టి ముక్తేశ్వరావు, గొళ్ళ పుల్లారావు, కాంగ్రెస్ యువజన నాయకులు భూక్యా చెన్నయ్య, లాకావత్ రాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యేలు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి దేవాలయ ఆలయ కమిటీ సభ్యులు, హరిహర పౌండేషన్ సభ్యులు చిట్టి బొమ్మల కోటేశ్వరరావు కుమారుడి అన్న ప్రాసన్న కార్యక్రమానికి మంగళవారం అశ్వరావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ట్రైకర్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు వేడుకకు విచ్చేసిన పలువురిని ఆత్మీయంగా పలకరిస్తూ వారితో కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి, నాయకులు దోసపాటి రాంబాబు, చల్లా రమేష్, చల్లా రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, పర్సా మాధవరావు, వడ్డే సత్యం, వీరభద్రం, మిరియాల కృష్ణ, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

–టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం రైల్వేస్టేషన్ సర్కిల్ లోని గాంధీ విగ్రహానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు తూము చౌదరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ శాంతి అహింస మార్గంలో దేశానికి స్వాతంతర్యాన్ని అందించిన మహానీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఎంతోమంది మహానీయుల త్యాగ ఫలితం వల్లే మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. ఆ మహాత్ముడు చేసిన త్యాగం ఫలితంగా మనం నేడు స్వేచ్ఛగా మన హక్కులను పొందగలుగుతున్నామని అన్నారు ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మన జాతిపిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, ఓబిసి జిల్లా కన్వీనర్ యల్లావుల కృష్ణమూర్తి, ఓబిసి కొత్తగూడెం మండల అధ్యక్షులు జయప్రకాష్, మైనారిటీ జిల్లా సెక్రటరీ గౌస్ పాషా, మండల అధ్యక్షులు అయూబ్, కాంగ్రెస్ నాయకులు బాగం మోహన్ రావు, పెదబాబు, సుందర్ లాల్ కోరి, బొబ్బాల వెంకట్, పూనెం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు బొల్లం ఉదయ్ కుమార్, తదితర కాంగ్రెస్ నాయకలు పాల్గొన్నారు.



# ఈ భూమి మాదే....

**-1954 నుంచి యజమానులుగా మేమే ఉన్నాం**
**-18 ఎకరాల్లో ఒక్క సెంటు భూమి కూడా ఎవ్వరికీ అమ్మలేదు**
**-భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు.. రెవెన్యూ రికార్డులు అన్నీ ఉన్నాయి**
**-ఏజెన్సీ చట్టాలను అడ్డం పెట్టుకుని భూమిని కాజేయాలని చూస్తున్నారు**
**-కోర్టులో ఉన్న భూమిలో నిర్మాణాలు పనులు ఎలా చేపడతారు..?**
**-గొలుసుల వాళ్లవి అన్నీ లింకులే కొన్నవి, అమ్మినవి అన్నీ అవాస్తవాలే**
**-18 ఎకరాలపై సీతారాములు డేగ కన్ను..**
**-మాకే అమ్మారని కొందరు.. మేమే కొన్నామని మరికొందరు హైడ్రామా**
**-కల్లూరి సంజీవరావు కుమారులు కల్లూరి మల్లేష్, చంద్రమౌళి, ఆయన మనవళ్లు**



**చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్) –** చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని 137/1, 137/3 నుండి 137/9 వరకు 18 ఎకరాల భూమి తమదేనని, 1954 నుంచి తమ తాత కల్లూరి కొమరయ్య యజమానిగా ఉండగా, ఆయన తదనంతరం తమ తండ్రి కల్లూరి సంజీవరావు(సంజయ్యా) యజమానిగా కొనసాగుతున్నారని, ఈ భూమిలో ఒక్క సెంటు కూడా ఎవ్వరికీ అమ్మలేదని, ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకుని కొందరి రాజకీయ పలుకుబడితో తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని కల్లూరి సంజీవరావు కుమారులు కల్లూరి మల్లేష్, చంద్రమౌళి, ఆయన మనవళ్లు కల్లూరి కుమారస్వామి, కల్లూరి సంపత్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విద్యానగర్ కాలనీలోని 18 ఎకరాల స్థలంలో చేపడుతున్న నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా కోర్టు పరిధిలో వివాదంలో ఉన్న భూమిలో కొందరు బడా నాయకులందరూ కలిసి తమ భూమిపై కన్నేసి ఏజెన్సీ చట్టాలను అడ్డు పెట్టుకుని తమకు కాకుండా చేయాలని కుట్ర చేస్తున్నారన్నారు. 18 ఎకరాల్లో ఒక్క సెంటు భూమి కూడా తాము ఎవ్వరికీ అమ్మలేదని, భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు అన్నీ ఉన్నాయన్నారు. 1967లో అప్పటి ఇల్లందు తహసీల్దార్ భూమిశిస్తు చెల్లించవలసిందిగా నోటీసులు జారీ చేయగా, దానికి సంబంధించిన భూమిశిస్తును సైతం చెల్లించిన రసీదులు ఇచ్చారని తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ ధరణిలో ఉందని, పలుమార్లు సంబంధించిన తహశీల్దార్‌కు వినతిపత్రం ద్వారా వారసత్వంగా పట్టాదారు పాసుపుస్తకాలు తమ పేరున వచ్చే విధంగా మార్పిడి చేయాలని అర్జీ పెట్టుకున్నామన్నారు. దీనికి అట్టి 18 ఎకరాల భూమి కోర్టు వివాదంలో ఉన్నందున ఇవ్వలేమని మెమో ఇవ్వడం జరిగిందన్నారు.

**–గొలుసుల వాళ్లవన్నీ లింకులే.. కొన్నవి, అమ్మినవి అన్నీ అవాస్తవాలే..**

18 ఎకరాలకు సంబంధించి గొలుసుల కుటుంబానివి అన్ని లింకులతో కూడుకున్నవేనని, వారు తమ వద్ద కొన్న దాఖలాలు లేవని, ఈ భూమిని కొన్నామని నకిలీ పత్రాలు సృష్టించి, వాటిని అడ్డం పెట్టుకుని 18 ఎకరాలలో రియల్ ఎస్టేట్ మాఫియాతో గొలుసుల మల్లయ్య లింకులు కలిపి అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్లాట్లు చేసి అమ్మి రూ.లక్షలు దండుకున్నారని, వాటికి తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అసలు ఈ భూమిని తాము వాళ్లకు కానీ, వేరే వాళ్లకు అమ్మిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు.

–18 ఎకరాలపై సీతారాములు డేగ కన్ను..

18 ఎకరాల భూమి తతంగం తెలుసుకున్న సీతారాములు ఆ భూమిపై డేగ కన్ను వేశాడని, ఇందుకు భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి పానకంలో పుడకలా సీతారాములు మధ్యలో దూరి ఈ భూమి నాదేనని అజమాయిషీ చెలాయిస్తున్నాడని తెలిపారు. ఏజెన్సీ చట్టాలను అడ్డుపెట్టుకుని అటు అధికారులను, ఇటు కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నాడని, అమాయక ప్రజలపై జులుం ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. 18 ఎకరాలకు సంబంధించి ఇటు గొలుసుల కుటుంబానికి కానీ, బాదావత్ సీతారాములు కానీ ఎటువంటి సంబంధం లేదని, వారికి అమ్మలేదని, ఈ భూమిపై సర్వహక్కులు తమకే ఉన్నాయని, వారి వద్ద ప్లాట్లు తీసుకుని నిర్మాణం చేపడతున్న వారు ఈ భూ వివాదం హైకోర్టు పరిధిలో ఉన్నందున నిర్మాణాలు ఆపాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, 18 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూదని కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు ఫ్లెక్సీలు సైతం ఏర్పాటు చేశారని, ఆ ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ యథేచ్ఛగా బడా రాజకీయ నాయకుల అండదండలతో నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. 18 ఎకరాలకు సంబంధించిన భూవివాదం హైకోర్టు పరిధిలో ఉన్నందున, కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ తీర్పు వెలువడి వరకు ఆ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని కోర్టు తీర్పు అనంతరం జరిగే పరిణామాలకు మేము బాధ్యులము కామని కల్లూరి సంజీవరావు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నిత్యావసర వస్తువుల స్టాకు వివరాలను ప్రభుత్వ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి





**–జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – వ్యాపారులు నిత్యావసర వస్తువుల స్టాకు వివరాలను ప్రతి శుక్రవారం ప్రభుత్వ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకల తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయపు మినీ సమావేశపు హాలులో జిల్లా అధికారులు, చాంబర్ ఆఫ్ కామర్స్, వర్తక వాణిజ్య వ్యాపారులతో జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,59,432 ఎకరాలలో వరి సాగవుతున్నట్లు చెప్పారు. 90 శాతం రైతులు సన్న బియ్యపు ధాన్యం, మిగిలిన 10 శాతం దొడ్డు రకం ధాన్యం పండిస్తున్నట్లు చెప్పారు. అలాగే జిల్లాలో 6 వేల ఎకరాల్లో పప్పు దినుసులు పంటలు పండిస్తున్నట్లు చెప్పారు. మన జిల్లాలో వరి సాగు ఎక్కువ జరుగుతున్నట్లు చెప్పారు. బియ్యం, పప్పులు, వంట నూనెల స్టాకు తప్పక ఆన్లైన్ చేయడంతో పాటు జిల్లా పౌర సరఫరాల అధికారికి నివేదిక అందచేయాలని చెప్పారు. నిత్యావసర వస్తువులు అక్రమంగా దాచి పెట్టి అధికదరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యాపారులకు సూచించారు. ధరల స్థిరీకరణ పాటించాలని, పౌర సరఫరాల అధికారులు తనిఖీలు చేపట్టాలని చెప్పారు. ఉద్యానవన పంటల సాగులో కూరగాయల పంటలు సాగుకు రైతులను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు ఇళ్లల్లోని ఖాళీ స్థలంలో కూరగాయల పెంపకం చేపట్టు విధంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతివారం పౌర సరఫరాల సిబ్బంది వ్యాపార దుకాణాలను తనిఖీ చేసిన నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత సంవత్సరం బియ్యం, పప్పు దినుసులు, నూనె ధరలను ఈ సంవత్సరం ధరల్లో వ్యత్యాసాలను వివరించారు. వ్యత్యాసానికి గల కారణాలను అడిగి తెలుసుకుని నిత్యావసర వస్తువులు కొరత రావొద్దని, ప్రజలకు కావాల్సిన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచడం వ్యాపారుల బాధ్యతని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, పౌరసరఫరాల అధికారి రుక్మిణి దేవి, పౌరసరఫరాల సంస్థ డిఎం త్రినాధ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా ఉద్యానవన అధికారి జినుగు మరియన్న, మార్కెటింగ్ అధికారి అలీం, మార్క్ ఫెడ్ డిఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-వ్యాధిపై విద్యార్థులకు అవగాహన
-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక పిలుపునిచ్చారు. మంగళవారం కుష్టి వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ వైద్యురాలు ప్రియాంక పర్యవేక్షణలో ఎర్రగుంట గ్రామంలో ర్యాలీ చేశారు. అనంతరం ఎర్రగుంట మండల పరిషత్ పాఠశాల, అన్నపురెడ్డిపల్లి గిరిజన బాలికల గురుకులంలో కుష్టి వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టి వ్యాధి నిర్మూలన దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 14 వరకు నిర్వహిస్తామని తెలిపారు. శరీరంపై స్పర్శ లేని గోధుమ ఎరుపు, రాగి రంగు మచ్చలు, పొడలు, లావుగా మారి నొప్పితో కూడిన నరములు, కాళ్లు చేతుల కండరాల్లో బలహీనత, చేతిలో పాదాలు నరముల్లో తిమ్మిర్లు గా అనిపించుట, కళ్ళు పూర్తిగా మూసుకోకపోవడం లాంటి లక్షణాలు ఉన్న అనిపించిన అవి కుష్టి వ్యాధి కావచ్చని అలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలని సూచించారు. కుష్టి వ్యాధి మొదటలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని వైద్య సదుపాయాలు అన్నీ ఉన్నాయని తెలిపారు. కుష్టి వ్యాధి నిర్మూలనకు వైద్య ఆరోగ్యశాఖ అన్ని విధాల కృషి చేస్తుందన్నారు. వ్యాధి లక్షణాలు మీ ఇంటి చుట్టుపక్కల వారికి ఉన్నట్లయితే వారికి వ్యాధి పై అవగాహన కల్పించి ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కృష్ణయ్య, కోటేశ్వరరావు, వర ప్రసాద్, నాగజ్యోతి, గురుకులం ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులు, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి అమరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని, దేశ సముపార్జన కోసం అమరులైన ఆ త్యాగమూర్తుల జ్ఞాపకార్థం జాతిపిత గాంధీ వర్ధంతి జనవరి 30న అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను, ప్రాణ త్యాగాల స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ ప్రత్యేక పాత్ర పోషించారని చెప్పారు. స్వేచ్ఛ కోసం సత్యం, అహింస మార్గాన్ని ఎంచుకొని పలు ఉద్యమాలు చేశారన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు, ప్రాణ త్యాగాలు వెలకట్టలేని వని చెప్పారు. అలాంటి మహనీయుల ఆశయాలు, విలువల స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు మధుసూదన్ రాజు, డిఆర్వో రవీంద్రనాథ్, డిసిఓ వేంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జంతువులను సంరక్షించాలి






## -అదనపు కలెక్టర్ రాంబాబు

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - జంతువులను సంరక్షిస్తూ వాటి మనుగడకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మార్కెటింగ్, పంచాయతి రాజ్, విద్యా, సమాచార, పశుసంవర్ధక శాఖలు, జంతు హింస నివారణ కమిటీ సభ్యులతో జిల్లా జంతు హింస నివారణ సంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు జీవాల సంరక్షణ, మనుగడపై ప్రజలకు అవగాహన కొరకు జంతు సంరక్షణ పక్షోక్ష వారోత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులతో ర్యాలీలు, వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. జంతువులు వాటి జీవన గమనాన్ని స్వేచ్ఛయుతంగా సాగించడానికి అనువైన వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పోలీస్, అటవీ, వెటర్నరి, మార్కెటింగ్, పంచాయతి శాఖల అధికారులు తనిఖీలు చేపట్టాలని సూచించారు. అనుమతులు లేకుండా జంతువులు, పక్షుల ఎగుమతి, దిగుమతి చట్ట రీత్యా నేరమని చెప్పారు. జంతువుల రవాణాలో కనీస నిబంధనలను పాటించాలని, పరిమితికి మించి రవాణా చేయడం నేరమని చెప్పారు. మూగజీవాలు పట్ల హింసకు పాల్పడొద్దని చెప్పారు. జంతు వధ శాలలను తనిఖీ చేయాలని చెప్పారు. చెక్ పోస్టుల వద్ద జంతువులను రవాణా చేయు వాహనాలను తనిఖీ చేయాలని చెప్పారు. పరిమితికి మించి రవాణా నిబంధలను అతిక్రమించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని చెప్పారు. వీధి కుక్కల వృద్ధి నియంత్రణకు కుక్కలకు గర్భనిరోధక శస్త్ర చికిత్సలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బి.నరేందర్ జంతువుల చట్టాలు, హక్కులు గురించి వివరించారు. మంచికంటి నగర్ లో నిరబహిస్తున్న వైద్య శాలలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని గో సంరక్షణ అధ్యక్షులు కోరారు. అనంతరం జంతువుల సంక్షేమానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి అలీం,డిప్యూటీ సీఈఓ నాగలక్ష్మి, విద్యా, పంచాయతిరాజ్, పశు సంవర్ధక శాఖ అధికారులు కమిటీ సభ్యులు అన్నపూర్ణ గో సంరక్షణ సమితి అధ్యక్షులు అంజనేయశర్మ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డిపెండెంట్ ఉద్యోగుల పరిస్థితి ఏంటి...!!??

### -జూనియర్ అసిస్టెంట్లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి
### -బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) - సింగరేణిలో ఎన్నికల కారణంగా నిలిచిపోయిన కారుణ్య నియామకాలు,ఎక్స్టర్నల్ ఉద్యోగులను వెంటనే డ్యూటీలోకి తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈసందర్భంగా కామేష్ మాట్లాడుతూ సింగరేణిలో మెడికల్ బోర్డు ద్వారా అన్ ఫిట్ అయిన కార్మికుల స్థానంలో డిపెండెంట్లకు నియామక పత్రాలు ఇవ్వాలని,అదేవిధంగా నియామక పత్రాలు అందజేసి రెండు రోజులు విధులు నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ లను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని కోరారు.తెలంగాలో కాంగ్రెస్ అధికాంలోకి వస్తే కొత్త ఉద్యోగాలు వస్తాయనుకుంటే కొత్త ఉద్యోగాలు రాకపోగా ఉద్యోగాలు వచ్చిన వారికి నియామక పత్రాలు ఇవ్వకుండా,సింగరేణి 177 ఎక్స్టర్నల్ ఉద్యోగాల భర్తీకి నియామకం జరిపిన యాజమాన్యం ఉద్యోగాల్లోకి తీసుకోకుండా కాలయాపన చేస్తుందని,ఉద్యోగ నియామకాల్లో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు మెడికల్ టెస్టులు,ఇంటర్వ్యూ లు,కౌన్సిలింగ్ పూర్తి చేసుకోగావారికి ఆఫీస్ ఆర్డర్లు కూడా ఇచ్చారని వారు జీఎం కార్యాలయాల్లో రిపోర్ట్ కూడా చేశారని ఎన్నికల కోడ్ నెపంతో నియామక పత్రాలు ఇచ్చిన వారిని విధుల్లోకి తీసుకోకుండా ప్రభుత్వం,సింగరేణి యాజమన్యం ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు.సింగరేణి ఉద్యోగం రాగానే చాలా మంది చేస్తున్న ఉద్యోగాలకు రాజీనామా చేసి వచ్చారని ఇప్పుడు వారి పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా మారిందన్నారు.డిసెంబర్ 27 తో ఎన్నికల కోడ్ ముగిసిన ఇంకా విధుల్లోకి ఏందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి డిపెండెంట్ ఉద్యోగులకు,ఎక్స్టర్నల్ ఉద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్,మాలోత్ వీరు నాయక్,వంగా రవిశంకర్,అల్లకొండ శరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు సన్మానించిన పీవీకే 5 గని కార్మికులు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)- కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్గా నూతనంగా ఎన్నుకోబడినఎండీ రజాక్ని ఐఎన్టీయుసి నాయకులు చిలక రాజయ్య ఆధ్వర్యంలో పీవీకే 5 గని కార్మికులు మంగళవారం పూల బొకే,శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరికి స్వీట్స్ పంచడం జరిగినది. ఈ సన్మాన కార్యక్రమంలో పీవీకే 5 నాయకులు, కార్యకర్తలు,శ్రేయోభిలాషులు,సానుభూతి పరులు, రజాక్ కి కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయుసి భాద్యతలు అప్పజెప్పినందుకు ఆనందాన్ని వ్యక్తం చేసారు. క్రమశిక్షణ, అంకితభావం, కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యల పై అవగాహన కలిగి, ట్రేడ్ యూనియన్లో ఎంతో అనుభవం వున్న రజాక్ కి ఏరియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక చేసిన ఐ ఎన్ టీ యు సి ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టీయుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా కార్మికులకు ఏ సమస్య వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తానని, ఐఎన్టీయుసి యూనియన్ బలోపేతానికి అందరు కలసికట్టుగా పనిచేయాలని కోరారు.ఈ సన్మాన కార్యక్రమంలో చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, ఏరియా స్టోర్ పిట్ భాద్యులు నటరాజ్,వల్లాల సాంబమూర్తి, సారయ్య, సబ్బాని సంపత్,రామ్మోహన్ రావు, కొమ్ము సాంబయ్య, ఈ.శ్రీనివాస్, ఎస్.రామస్వామి, బి.శంకర్, సవీర్, వేణుగోపాల్, రాజకుమార్, నాగరాజ్, డి.రమేష్, సమ్మయ్య, సందీప్, కుమారస్వామి, సామల సందీప్, పాసి, మధుసూదన్, పొన్నాల కృష్ణమూర్తి,శ్రీరాములు మేకల లక్ష్మణ్, రమాకాంత్, చిరంజీవి,గారె రమేష్, గంగరాజు, చిలికి రాజేష్, శంకర్,జాడిప్రసాద్,ఓం ప్రకాష్,చిన్నీ, నాగేశ్వరావు, సన్నీ,తదితరులు పాల్గొన్నారు.

## ఆవాజ్ జిల్లా కమిటీ అధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతికి ఘనమైన నివాళి



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) - మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక గోవింద్ సెంటర్ పెన్షనర్స్ బిల్డింగ్ వద్ద ఆవాజ్ జిల్లా,ఇల్లందు మండల కమిటీల అధ్వర్యంలోమంగళవారం మహాత్మ గాంధీ వర్ధంతి సభ నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి ఖాదర్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ నేడు గాంధీజీని ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త నాధూరామ్ గాడ్సే కాల్చి చంపాడని, ప్రాణం పోతున్న స్థితిలో కూడా గాంధీ జీ ఈశ్వరే అల్లాహ్ తేరే నాం సభుకో సమ్మతు దే భగవాన్ అని అన్నారని, అంటే హిందూ, ముస్లిం, సిఖ్, ఇసాయి అందరికీ దేవుడు ఒక్కడే అని అన్ని మతాలకు దేవుడు ఒక్కడేనని పేర్కొంటూ ప్రాణాలను వదలడం మహాత్మా గాంధీకే చెల్లిందని ఆయన అన్నారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయుడు గాంధీ జీ అని అలాంటి ఆయనను ఆర్ ఎస్ ఎస్ వారు కాల్చి చంపడం అమానుషచర్యగా ఆయన అభివర్ణించారు. ఆర్ ఎస్ ఎస్ మూలాలు ఉన్న బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం మత రాజకీయాలను నేడు తెర మీదకు తెచ్చారని అన్నారు.లౌకిక ప్రజాస్వామ్య దేశంలో ప్రధానిగా ఉన్న మోడీ అంబేత్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారు అని అన్నారు. రా బోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ ని గద్దె దించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, యాకూబ్ పాషా, రజియా, మలేఖ, ఆసియా, రసూల్ బి, హుస్సేన్ బీ, తదితరులు పాల్గొన్నారు.

## శాంతమ్మ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన కాశరబాధ శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె పార్థివ మృతదేహానికి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకారం డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, వెల్లిపాక సహకార సంఘ అధ్యక్షుడు ఎంపీటీసీ కమటం నరేష్, నెల్లిపాక సహకార సంఘ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల కో ఆపరేషన్ చేస్తే ఖదీర్, నాయకులు ముత్తినేని వాసు, పర్వత నరేష్ వేములపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ అవిశ్వాసం పై ఆర్డీవోకి వినతి పత్రం అందజేసిన ఎంపీటీసీలు

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)- అశ్వాపురం మండల పరిషత్ వైస్ ఎంపీపీ కంచుకట్ల వీరభద్రంపై అవిశ్వాసం పెట్టడానికి ఎంపీటీసీలు ఆర్డిఓ మంగి లాల్ ను మంగళవారం కలిసారు. 12 మంది ఎంపీటీసీల్లో1/3 వంతు మెజారిటీ సభ్యులు సంతకాలతో వినత పత్రం అందజేశారు. అవిశ్వాసం పై నిర్ణయం త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ఆర్డీవో మంగిలాల్ తెలియజేశారు.



## సారపాకలో మరుగుదొడ్డి నిర్మాణాలు చేపట్టాలి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- దినదినం అభివృద్ధి చెందుతున్న సారపాక పట్టణంలో 40 వేల మంది జనాభా నివసిస్తున్నారు. ఈ పట్టణంలోనే కాకుండా చుట్టుపక్క గ్రామాల నుండి వేలాదిమంది వస్తూ పోతుంటారు అటువంటి సారపాక గ్రామంలో నేటికీ మరుగుదొడ్ల నిర్మాణాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పున్నంచంద్ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీసీ తో పాటు సంబంధం అధికారులు స్పందించి తక్షణమే మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

## స్టేషన్ బస్తిలో మహాత్మా గాంధీ వర్ధంతి కి ఘనంగా నివాళులు.



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక స్టేషన్ బస్తిలో తొలి మలి దశ ఉద్యమకారులు హరి గోపాల్ శర్మ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు 50 మందికి అంగన్వాడి, 20 మంది పిల్లలకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ బానోతు రవి నాయక్, సిటీ కేబుల్ యాంకర్ పగడాల చందు, కంచర్ల సూర్యనారాయణ, గాజుల పిచ్చయ్య,అంగన్వాడీ టీచర్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి పోడు భూముల సమస్యలను పరిష్కరించాలి

**- సీఎం రేవంత్ రెడ్డి ని కోరిన న్యాయవాది సువర్ణపాక సత్యనారాయణ.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్). హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డిని సోమవారం రాత్రి ఆదివాసి న్యాయ వాదుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సువర్ణపాక సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. అనంతరం ఆదివాసీల సమస్యలతో కూడిన వినతి పత్రం అందించి సమస్యలను వివరించారు. తెరాస ప్రభుత్వంలో 2004 నుండి 2018 వరకు ఆదివాసిల నుండి లాక్కున్న పోడు భూముల ను తిరిగి ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. హక్కు పత్రాలు పొందిన ఆదివాసుల భూములలో త్రీఫేస్ కరెంటు ఇవ్వకుండా వ్యవసాయం చేసుకోకుండా ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, త్రీ ఫేస్ కరెంటు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, జల ప్రభ పథకం కింద ఆదివాసులందరికీ ఉచితంగా బోరు బావులు వేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కబ్బాకుల రవి, మోకాళ్ళ శ్రీనివాస్, చాట్ల రమేష్ కొప్పుల రవి తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లందు ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ ఏర్పాటు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు ఏరియాలో కంపెనీ ఉత్పత్తి వ్యయం, మిషనరీల పనితీరు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు , సంక్షేమం, ఉత్పత్తి లక్ష్యాలను సాధించే కార్యాచరణ తదితర అంశాలను తెలియజేపేందుకు యాజమాన్యం మల్టీ డిపార్ట్మెంట్ టీమ్స్ ను ఏర్పాటు చేసింది. మంగళవారం నాడు ఏరియాలోని ఎం.వి.టి.సి లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ ఏర్పాటు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ హాజరై మాట్లాడుతూ ఇల్లందు ఏరియా లోని ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీల పనితీరు, ఉత్పత్తి వ్యయం ఇలాంటి విషయాలను తెలియజెప్పడం జరుగుతుందని అన్నారు. వివిధ గనులు, విభాగాల నుండి ఎంపిక కాబడినటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ టీం సభ్యులకు, ఏరియాలోని గనుల ప్రాజెక్టు ఆఫీసర్లకు తెలిపారు. ఇట్టి వివరాలను తమ తమ గనులు, విభాగాలలో పనిచేసే ప్రతి ఉద్యోగికి తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి.యంమల్లారపుమల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, ఏ.జి.ఎం(ఐ.డి)యం.గిరిధరరావు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, డి.జి.ఎం (పర్సనల్) జీవీ మోహన్ రావు, ఇతర అధికారులు మధు బాబు, మహేష్, నాగేశ్వరరావు గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీనజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, ఏరియా ఉత్తమ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ 76వ వర్ధంతి వేడుకలు.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణం లోని స్థానిక ఆం బజార్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరు సతీష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుక వచ్చిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. అహింసవాదంతో ఎంతటి కఠిన లక్ష్యనైన చేదించవచ్చని నిరూపించి, వలసవాదుల చెర నుండి అఖండ భారతావనికి విముక్తి కలిగించి, ప్రపంచానికి నూతన పోరాట ఒరవడి నేర్పిన మహానీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. అనంతరం ఆం బజార్ మెయిన్ రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని వాసవి క్లబ్ సభ్యులందరూ చెత్తను ఏరి శుభ్రం చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి యెలూగూరి మధుబాబు, కోశాధికారి సైఫా రాజశేఖర్, ప్రముఖ పురుగుల మందు వ్యాపారి వ్యామసాని జనార్ధన్ రావు, మార్గదర్శి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపల్ అర్వపల్లి రాధాకృష్ణ, తాటిపల్లి సుబ్బారావు, గందె సురేష్, జొన్నల ఉపేందర్ నాథ్, చందా చక్రధర్, కుమార్, అను తదితరులు పాల్గొన్నారు.

## నిత్యం స్పెషలిస్టు వైద్యులతో వైద్యసేవలు



బూర్గంపాడు,సూర్య( మేజర్ న్యూస్) - బూర్గంపాడు సీహెచ్సీ(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)లో 24 గంటల పాటు స్పెషలిస్ట్ వైద్యులతో రోగులకు వైద్యసేవలు అందుబాటులో ఉంటాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎన్. శైలేష్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సీహెచ్సీలో ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు, దంత వైద్యనిపుణులు, మత్త వైద్యనిపుణులు, షుగర్వ్యాధి నిపుణులు, జనరల్ జర్జన్(శస్త్ర చికిత్సలు), చిన్నపిల్లల వైద్యనిపుణులు, జనరల్ ఫిజిషీయిన్లు ఆసుపత్రిలో 24 గంటలూ రోగులకు అందుబాటులో ఉంటారని, వైద్యసేవలు నిత్యం అందుబాటులో ఉంటాయని, మండల పరిధిలోని రోగులు ఏ సమస్య వచ్చినా సిహెచ్‌సి సంప్రదించి వైద్యసేవలు పొందాలని ఆయన కోరారు.

## కేంద్ర ప్రభుత్వం 100 రోజుల పనికి బడ్జెట్ పెంచాలి

**- వ్య..కా.సం. మండల కార్యదర్శి ఆలేటి కిరణ్.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కూలీల పని దినాలు పెంచాలని బడ్జెట్లో 2.60 లక్షల వేల నిధులను కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వందరోజుల పని ఉపాధి కార్యక్రమానికి బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచాలని కోరుతూ మంగళవారం ఇల్లందు మండల ఎంపీడీవో డి. బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వీరభద్రం అధ్యక్షతన జరిగిన సభలో ఆలేటి కిరణ్ మాట్లాడుతూ యూపీఏ 2 ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలో నాటి వామపక్ష పార్టీలు వ్యవసాయకూలీల కోసం వందరోజుల పనిని కల్పించాలని కోరుతూ చట్టాన్ని తీసుకువచ్చిందని,నేటి బిజెపి ప్రభుత్వం 100 రోజుల పనిని నిర్వీర్యం చేస్తూ బడ్జెట్ ను తగ్గిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీల పని దినాలను పెంచుతూ బడ్జెట్లో రూ.2.60లక్షల వేల నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వంద రోజులుగా ఉన్న పనిదినాలను 200 రోజుల పని దినాలుగా మార్చాలని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.600 లు ఇవ్వాలని, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెడికల్ కిట్టు, టెంటు,మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రెండో పంటగా పని కల్పిస్తున్న తూనికాకు సేకరణను ఇప్పటివరకు టెండర్లు పిలవకుండా ఉన్నారని, తక్షణమే టెండర్లు పిలిపించి ప్రూనింగ్ పనులు చేపట్టాలని,పెండింగ్ బోనస్ను వెంటనే ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్తేరు,ధనసరి వసంత,మేకల ఉషారాణి, జ్యోతి,చింతా అనసూయ, ఈసం లక్ష్మి,శాంత తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ అహింసా సిద్ధాంతమే మనందరికీ మార్గదర్శకం

**- డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- భారత దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిపై పోరాడిన గాంధీజీ అహింసా సిద్ధాంతమే మనందరికీ మార్గదర్శకం అని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లాలకు నూతనంగా డిసిఎంఎస్ చైర్మన్ గా ఎన్నికైన కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచ మార్కెట్ లోని గాంధీజీ విగ్రహానికి కొత్వాల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కులమతాలకతీతంగా అన్ని వర్గాల వారిని ఏకతాటిపై తెచ్చి అందరికి సమన్యాయం చేసిన వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ సిద్ధాంతాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మగుడి డైరెక్టర్ ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, ప్రముఖులు ఎస్ వి రామానుజాచార్యులు (బ్యాంకు చారి), పెండ్యాల కృష్ణమూర్తి, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, బండి అంజయ్య, సునీల్ అగర్వాల్, దినకర శాస్త్రి, బ్రిజ్ మోహన్ అగర్వాల్, చిన్నంశెట్టి రంగయ్య, పుల్లారావు, సి హెచ్ పూర్ణచందర్, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, నాంపల్లి వేణు, ఎస్ వి శేషాచార్యులు, వ్యాపారస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# కుష్టి వ్యాధి అవగాహన సదస్సు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్కూల్స్ అంగన్వాడీలలో వైద్య శిబిరాలలో వైద్య సిబ్బంది సమావేశం నిర్వహిస్తూ వ్యాధి పై అవగాహన సదస్సులు నిర్వహించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ కుష్టి వ్యాధి నివారణ దినముగా జనవరి నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ వరకు ఈ అవగాన సదస్సులు జరుగుతాయి. లెప్రసీ అవగాహన సదస్సు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో చర్ల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ లెప్రసీ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిదులుగా మండల తాసిల్దార్అనంత రామకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ భరణి బాబు, చర్ల మేజర్ పంచాయతీ ఈవో కృష్ణ, సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ఉప సర్పంచ్ శివ, హాజరైనారు. లెప్రసీ అవగాహన సదస్సులో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. ఈ కుష్టి వ్యాధి మైకో బాక్టీరియం లెప్రే అనే ఒక సూక్ష్మ క్రిమి ద్వారా సోకే వ్యాధి అని చెప్పారు. ఈ వ్యాధి వంశపారంపరంగా రాదు అని తెలియజేశారు. కుష్టు వ్యాధి చర్మము, నరాలు ఎక్కువగా ప్రభావితం అవుతాయి అని, శరీరంపై ఎక్కడైనా



స్పర్శ కోల్పోవడం ఈ వ్యాధి ప్రధాన లక్షణం అని తెలియజేశారు. ఈ వ్యాధి గుర్తించడం స్పర్శ లేని, మొద్దు బారిన చర్మము, చర్మము పై ఎరుపు, తెలుగు రంగు కల మచ్చలు కుష్టు వ్యాధి కావచ్చునని చెప్పారు. ఈ వ్యాధి లక్షణాలు కనుబొమ్మలు రాలిపోవడం, చెవితమ్మలు మందంగా మారడం, చేతులు, కాళ్ళలో తిమ్మిర్లు, వాపులు, పుండ్లు, బొబ్బలు, ఒంటిపైన గడ్డలు, కాయలు రావడం, ముక్కు నుంచి రక్తం పడటం వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గరలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని డాక్టర్ అరుణ తెలియజేశారు. ఈ వ్యాధి నిర్ధారణ చికిత్స అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా జరుపబడునని చెప్పారు. ఈ వ్యాధి కి మందులు 6 నుండి 12 నెలలు వాడినట్లయితే, ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలియజేశారు. ఈ వ్యాధి వలన ఏర్పడిన అంగవైకల్యం శాస్త్ర చికిత్సతో సరి చేయవచ్చునని చెప్పారు. ఈ వ్యాధి బారిన పడిన వారందరూ తమ, తమ పూర్తి సామాజిక జీవితము గడపవచ్చునని తెలియజేశారు. ఈ వ్యాధి మానవాళికి తెలిసిన అతి ప్రాచీనమైన వ్యాధి అని చెప్పారు. ప్రతి సంవత్సరము ప్రపంచం మొత్తం మీద నయమవుతున్న కేసులలో సగానికి ( 50% )పైగా మనదేశంలోనే ఉంటున్నాయి అని చెప్పారు. ఈ వ్యాధి మొత్తం కేసులలో 10 శాతం వరకు చిన్న పిల్లలు ఈ వ్యాధికి గురవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీనివాసరావు, చింత సత్యనారాయణ, హెల్త్ స్టాపు ఆశ వర్కర్లు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువు భూమి ఆక్రమించారని తహసీల్దార్కు ఫిర్యాదు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – టేకులపల్లి మండలం కొత్తతండా (జి) పంచాయతీ పరిధిలోని ముండికుంట చెరువులో భూమిని ఓ వ్యక్తి ఆక్రమించారని ఆరోపిస్తూ ఆ పంచాయతీ పరిధిలోని రైతులు మంగళవారం టేకులపల్లి తహసీల్దార్కు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ముండికుంట చెరువును నిర్మిచి సుమారు 60 ఏళ్ళు దాటింది. ఆ చెరువు కింద ఆయకట్టు రైతులు రెండు పంటలకు సరిపడా నీరందుతుంది. ఐదేళ్ల క్రితం నుంచి బిల్లుడుతండా గ్రామానికి చెందిన అజ్మీరా మోతిలాల్ అనే వ్యక్తి ఏడాదికి ఇంత చొప్పున చెరువు శిఖాన్ని ఆక్రమిస్తూ చివరకు నాలుగు ఎకరాల మేరకు చేరింది. అందులోనే వ్యవసాయ బోరు కూడా వేసి ట్రాక్టర్ డోజర్ ను పెట్టి లెవల్ చేయిస్తున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. దీనితో చెరువులో నీరు నిలవడం తగ్గి చెరువు ఆయకట్టు తగ్గిందని వివరించారు. ఇప్పుడు ఒక పంటకు కూడా నీరు ఉందని పరిస్థితి ఏర్పడిందని రైతులు తెలిపారు. తక్షణమే చెరువు ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎంత ఉంది కొలిపించి హద్దులు ఏర్పాటు చేయాలనీ కోరారు. ఫిర్యాదు తీసుకున్న తహసీల్దార్ కృష్ణవేణి విచారణకు ఆదేశించారు. ఆర్ ఐ – 2 ను వెంటనే విచారణ చేసి నివేదిక అందజేయాలని ఆదేశించారు.

## వెంకటనారాయణ ఆచార్యులు మృతి కి బ్రాహ్మణ సంఘం ఘన నివాళి..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రం లోని సత్యబామ సామెత వేణుగోపాల స్వామి ఆలయంలో అర్చకులు గా పనిచేసిన పెదపాటి వెంకటనారాయణ ఆచార్యలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ సందర్భంగా మండల బ్రాహ్మణ సంఘం మంగళవారం ఘనంగా నివాళులు అర్పించింది. ఈ క్రమంలోనే పట్టణ బ్రాహ్మణ సంఘం నాయకులు, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఆచార్యులు పార్థివ దేహనకి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ వేదపండితులు దైవజ్ఞ శ్రీ శ్రీ కామవరపు విజయమారుతి శర్మ ఆచార్యులు సేవలను కొనియాడారు. ఆయన లేని లోటు బ్రాహ్మణ లోకానికి వెళుతుగా ఉంటుందన్నారు. ఈ దిశలోనే వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియ చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు నివాళులు అర్పించిన వారిలో బ్రాహ్మణ సంఘం నాయకులు చామర్తి గోపాలకృష్ణ శాస్త్రీ (గోపి శాస్త్రీ )కావుతా సూరిబాబు శాస్త్రీ,అఖిల్ శాస్త్రీ, మోహనకృష్ణ, కొండపల్లి చంటి, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ నాయకులు పసుమర్తి వీరేశ్వరరావు, సత్తిపండు, తదితరులు పాల్గొన్నారు.



## మానస వికాస్ స్కూల్లో జాతి పితకు ఘన నివాళులు



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)- మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రగతి నగర్ లోని మానస వికాస్ స్కూల్లో 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. స్కూల్ కరెస్పాండంట్ గోగినేని కవిత మేడం మాట్లాడుతూ భారత జాతి ఎల్లప్పుడూ గర్వించదగ్గ గొప్ప వ్యక్తి జాతి పిత మహాత్మ గాంధీ అని కొనియాడారు, ప్రతి ఒక్కరు అయనను స్మరించుకోవాలని అయన సిద్ధాంతాలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కో కరెస్పాండంట్ భార్గవ్ కుమార్ , ప్రిన్సిపాల్ శ్రీవాణి , ఫర్జానా, రమాదేవి,దుర్గ,ఇందిర, గేసియ,అనూష, అపర్ణ, సాయి నవీన, సౌమ్య, దేవిక, హుస్సేన్, సురేష్, సతీష్, శిరీష, రేష్మ,కవిత,ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోరంపల్లిబంజర్ పీహెచ్సీలో లెప్రసీపై అవగాహన సదస్సు



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని మోరంపల్లిబంజర పిహెచ్సి ఆసుపత్రిలో స్పర్శ లెప్రసీపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం నుంచి ఫిబ్రవరి 14 వరకు అన్నిశాఖల సమన్వయంతో వీహెచ్ఎస్ఎన్సీ కమిటీలతో లోకల్ సర్పంచ్లతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వైద్యురాలు లక్ష్మిసాహితీ తెలిపారు. లెప్రసీతో శరీరంపై స్పర్శలేని మచ్చలు, రాగిరంగు మచ్చలు ఉన్నట్లయితే సంబంధిత వైద్యులు,ఎస్ఎల్సీలో ఎంఎలెచ్పీ, ఏఎన్ఎంల ద్వారా గుర్తించి చికిత్స పొందాలని సూచించారు. లెప్రసీ బాధితుల ద్వారా సమాజంలో గౌరవిస్తూ ఉండాలని, లెప్రసీకి మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. పీహెచ్సీ పరిధిలో ఎంపీబంజరలో లక్ష్మిసాహితీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు లెప్రసీ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవో రవి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి- సీఐటీయూ




కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పరిశ్రమల అమ్మకం- కార్మిక వ్యతిరేక చట్టాలు సమస్యలపై ఫిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మె చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందు నరసింహారావు పేర్కొన్నారు. పివికే-5 మైన్ లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్ లో నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్పోరేట్ మంత్రిత్వ విధానాలను, బొగ్గు బ్లాకుల అమ్మకం వ్యతిరేకంగా సిఐటియు ఎఐటియుసి, ఐఎన్‌టియుసి , హెచ్ ఎం ఎస్ తదితర సంఘాల తో కూడిన జాయింట్ యాక్షన్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్, సంయుక్త కిసాన్ మోర్చాలు అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని పిలుపునిచ్చాయని అన్నారు. సింగరేణిలో ఫిబ్రవరి 16న సింగరేణి బందును జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.కోల్ ఇండియాలో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ వాటాలు కేవలం 63.13% మాత్రమే ఇంకొక్క 14% వాటాలు కేంద్రం అమ్మితే కోల్ ఇండియా ప్రభుత్వ పరిశ్రమగా ఉండదు అప్పుడు వెజ్ బోర్డులు ఉండవు కోల్ ఇండియాలో నడుస్తున్న 160 బొగ్గు గనులను క్యాపిటలైజేషన్ క్యాపిటల్ పేరు కింద అమ్మి వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు . కొత్త మైన్స్ కేటాయించడం లేదని, బొగ్గు బ్లాక్ ల వేలంలో ఆదానికి యాజమాన్యం చేకూర్చేలా ఆయనకి గుత్తాధిపత్యం పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని , కోల్ ఇండియాలో రిజర్వు పండుగ ఉన్న రూ 30 వేల కోట్లకు స్పెషల్ డివిడెండ్ పేరుతో మోడీ ప్రభుత్వం తీసుకొని ఆ కంపెనీకి పెట్టుబడులకు డబ్బులు లేకుండా చేసిందని తెలిపారు. కేంద్రం సింగరేణికి బొగ్గు బ్లాకు కేటాయించడం లేదు. కోల్ ఇండియాలో వాటాలు అమ్ముతున్న కేంద్రం సింగరేణిలో తనకున్న 49 శాతం వాటాలు అమ్మడనే గ్యారెంటీ లేదు. గత ప్రభుత్వం సింగరేణి రిజర్వ్ ఫండ్ రూ 10 వేల కోట్ల వాడుకొని ఆర్థిక కష్టాల్లోకి నెట్టింది. సింగరేణిలో కొత్తగా వచ్చే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు ఔట్సోర్సింగ్ ఇంకొక ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కొత్త కోడ్ లను పార్లమెంటు చేత ఆమోదింప చేసుకొని అమలుకు సిద్ధం చేసుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వై వెంకటేశ్వరరావు, పి. నాగేశ్వరరావు, ఎస్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం, అంబేద్కర్ నగర్ లో పర్యటించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కిష్టారం గ్రామం, అంబేద్కర్ నగర్ గ్రామాలలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ వాసులతో జిఎం వ్యక్తిగతంగా కలిసి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను జిఎం కి విన్నవించగా సానుకూలంగా స్పందించడం జరిగింది. కిష్టారం గ్రామ పెద్దలు అప్పారావు, పి. రాజు (ఈశ్వర్) సిహెచ్ రేణుక ఎంపీటీసీ తో కిష్టారంలోనీ గవర్నమెంట్ స్కూల్, కమ్యూనిటీ హాలు, గ్రంథాలయాలను సందర్శించి పార్టీ మరమ్మత్తు పనులను చేస్తున్నటువంటి సంబంధిత అధికారులను పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది.సైలో బంకర్స్ నుండి బెస్ట్ రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. జిఎం మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ వాసులకు ఆరో ప్లాంట్, డ్రైనేజీ కాలువలు మరియు చర్చికి ఇరువైపులా రేకుల షెడ్డు స్కూల్ షెడ్యూల్ రిపేర్ చేయవలసిందిగా సంబందించిన వారికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, జే వి ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్ వెంకటాచారి, కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ డి రమణారెడ్డి, ఎస్సీ సివిల్ మదీనా పాష, ఇతర అధికారులు, గ్రామవాసులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)- జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా దమ్మపేట వైద్యాధికారి మణిదీప్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు కార్యక్రమం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మణిదీప్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి దీర్ఘకాలిక చర్మవ్యాధి మాత్రమే అని ఆరు నెలల పాటు మందులను వాడితే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే కుష్టు వ్యాధిపై మూఢనమ్మకాలను నమ్మి జీవితాలను వ్యర్థం చేసుకోవద్దన్నారు. ఈ దిశలోనే కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, చిన్న శెట్టి యుగంధర్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా గాంధీజీ వర్ధంతి..



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)- పట్టణంలోని పెద్దబజార్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద గాంధీజీ వర్ధంతి వేడుకలను మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వాసవి క్లబ్ అధ్యక్షులు అత్తులూరి సతీష్ మాట్లాడుతూ జాతి పిత మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు దారా ప్రసాద్ (డీపీ ), ఫ్యాన్సీ షాప్ దారా శ్రీనివాసరావు,పసుమర్తి రాము, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా గాంధీ వర్ధంతి

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) దమ్మపేట సెంటర్లోని త్రివేణి పాఠశాలలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఈ రామ్మూర్తి వైస్ ప్రిన్సిపాల్ కవిత ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ జి వీరేంద్ర చౌదరి, సి ఆర్ ఓ కే మురళి తమ అమూల్యమైన సందేశాన్ని వినిపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# సెంట్రల్ యూనివర్సిటీలో రిజర్వేషన్ పోస్టులను జనరల్ కేటగిరీలోకి మార్చేందుకు కుట్ర

వెనక్కి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం యధావిధిగా అమలకు నిర్ణయం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నగరం అభ్యర్థులు లేరనే సాకుతో రిజర్వేషన్లు రద్దు చేయొద్దు సెంట్రల్ యూనివర్సిటీల్లోని పోస్టుల భర్తీకి వివిధ కేటగిరి అర్హులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దుచేసి సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ తీసుకున్న నిర్ణయాలను యావత్ భారత ప్రజలు తీవ్రఆగ్రహం వ్యక్తం చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కేంద్రం వెనక్కు తగ్గటం శు భపరిణామం అని యూజీసీ ఛైర్మన్ శ్రీ జగదీష్ కుమార్ ప్రకటన రాజ్యాంగం యొక్క రక్షణ గొప్పతనాన్ని నిరూపించిందని డా.బి.ఆర్.అంబెడ్కర్ ఆలోచన అణగారిన వర్గాలకు అండ అని రుజువు అయిందని రానున్న కాలంలో ప్రజలు,రిజర్వేషన్ ఫలాలు పొందుతున్న వర్గాలు అప్రమత్తంగా ఉండకపోతే రానున్న తరం నరకయాతన పడాల్సి వస్తుందని మేధావులు ప్రజాస్వామ్య వాదులు రిజర్వేషన్లు తొలగించే దుష్టపన్నాగాలను తిప్పికొట్టాలని భారత రాజ్యాంగంపట్ల గౌరవంలేని ప్రభుత్వాలు ప్రజల హక్కులను కాలరాస్తూనే ఉంటాయని లౌకిక రాజ్యం కొనసాగునట్లు కాపాడుకోవాలని కోరారు యూజీసీ ముసాయిదాను వెనక్కు తీసుకొని చేసిన తప్పును సరిచేసుకోవటం మంచి నిర్ణయమని భవిష్యత్తులో మళ్లీ ఈ లని అనాలోచిత నిర్ణయాలు తీసుకోవద్దని హెచ్చరించడం జరిగింది.భారత రాజ్యాంగం కల్పించిన సమస్త విధి విధానాలను ఎలాంటి వివక్షలేకుండా అమలు చేయాలని ప్రభుత్వాలను కోరుచున్నానని కనకయ్య చెప్పారు ప్రభుత్వాలు చేసే రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని విజ్ఞప్తి చేశారు



# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మీటింగ్






**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం నగరం ఖమ్మం స్థానిక కవితా మెమోరియల్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మీటింగ్ జరిగినది. ఈ కార్యక్రమానికి ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అన్ని కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ.నారాయణ మరియు ఖమ్మం జిల్లా ప్రోగ్రాం కన్వీనర్ యన్. శ్రీనివాస రావు అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ ఆనంద్ బాబు, మరియు సీఎంవో రాజశేఖర్ ఖమ్మం జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి సత్యకుమార్ పాల్గొన్నారు కాకతీయ యూనివర్సిటీ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ.నారాయణ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సేవా దృక్పథం కలిగి అంకిత భావంతో పనిచేయాలని కోరారు. గత సంవత్సరంలో చేసిన కార్యక్రమాల గురించి సమీక్షించి భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించారు ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్. శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పిఎఫ్ ఎంఎస్ ఎకౌంటు గురించి అవగాహన కల్పించారు అలాగే ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలలో విద్యార్థులను ఏ విధంగా భాగస్వాములను చేయాలి అనే విషయాలపై కూడా చర్చించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి రమణారావు వివిధ కళాశాలల ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముగిసిన భౌతిక శాస్త్ర జాతీయ సదస్సు

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో రెండు రోజులుగా ఎంతో విజ్ఞానదాయకంగా దేశం నలుమూలల నుండి విచ్చేసిన సైన్స్ అధ్యాపకులతో కోలాహలంగా నిర్వహించిన భౌతిక శాస్త్ర జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "రీసెంట్ అడ్వాన్సస్ ఇన్ మెటీరియల్ సైన్స్ రీసెర్చ్" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు మొత్తం నాలుగు సెషన్స్ లో జరిగింది. మొదటి సెషన్స్ లో ఇద్దరు ఎన్ఐటి అనగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ నుండి విచ్చేసిన డాక్టర్ ప్రొఫెసర్ డాక్టర్. దినకర్ దంతాల డాక్టర్ డి. హరినాధులు చేసిన కీలకోపన్యాసాలు భౌతిక రసాయన శాస్త్ర అధ్యాపకులనే కాక అన్ని సబ్జెక్టుల అధ్యాపకులను విద్యార్థులను ఆకట్టుకుంది. రెండవ సెషన్స్ లో డాక్టర్ డి. పాల్ జోసెఫ్ డాక్టర్. కే. ప్రభాకర్ రావులు వారి వారి విస్తృతో ఉపన్యాసాల ద్వారా అధ్యాపకులు , విద్యార్థి లోకాన్ని పరిశోధనా రంగం వైపు ఆకర్షించారు. రెండవ రోజు ఉదయం సెషన్స్ లో పూర్ణ ప్రజ్ఞ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైంటిఫిక్ రీసెర్చ్ బెంగళూరు ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ నలజాల ఆన్లైన్లో తమ పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. తర్వాత యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ ఆంధ్ర ప్రదేశ్ కి చెందిన కెమిస్ట్రీ ప్రొఫెసర్. సిహెచ్. చంద్రశేఖర్ "రోల్ ఆఫ్ బైసిందోల్స్ ఇన్ డిజైనింగ్ ఆఫ్ యాంటీ క్యాన్సర్ డ్రగ్ క్యాండిడేట్స్" అను అంశంపై విజ్ఞానదాయక ప్రసంగం చేశారు. మధ్యాహ్నం సెషన్స్ లో స్మార్ట్ నానో మెటీరియల్స్ సొల్యూషన్స్ సీనియర్ శాస్త్రవేత్త నేషనల్ రీసెర్చ్ కౌన్సిల్ రైట్ పాటర్సన్ ఎయిర్ ఫోర్స్ రీసెర్చ్ లేబరేటరీ ఓహిఓ యూఎస్ఏ, శ్రీ వెంకట శ్రీనివాస్ పులి "నానో స్ట్రక్చర్ ఫర్ మల్టీ ఫంక్షన్ అప్లికేషన్స్" అనే అంశంపై విస్తృతోపన్యాసం చేశారు. ప్రతి సెషన్స్ లో రిసోర్స్ పర్సన్స్ ల ప్రసంగాల మధ్య వివిధ డిగ్రీ కళాశాల నుండి వచ్చిన అధ్యాపకులు, పి.జి. డిగ్రీ విద్యార్థులు తమ తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఈ విధంగా మొత్తం ఆన్లైన్ ఆఫ్లైన్లో సమర్పించిన పరిశోధనా పత్రాల సంఖ్య 143 దాటింది. ఈ పరిశోధనా పత్రాలతో ఒక సావనీర్ని ముద్రించి అధ్యాపకులు అందించడం జరిగింది. నాలుగు గంటలకు జరిగిన ముగింపు సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జి. పద్మావతి అధ్యక్షత వహించగా ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. జకీరుల్లా ముఖ్యఅతిథిగా ప్రత్యేక అతిథిగా రిటైర్డ్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.దర్జన్ విశిష్ట అతిధి గా పాల్గొన్నారు. ఇంకా ముగింపు సమావే సమావేశంలో పరిశోధనా పత్రాలను సమర్పించిన అధ్యాపకులకు విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం జరిగింది. ఈ ముగింపు సమావేశంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందము విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి కి వినతి పత్రం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మోటాపురం గ్రామంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని గ్రామస్తులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. మంగళవారం గ్రామ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో దయాకర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. గ్రామంలో నేటి వరకు పక్కా ఇళ్లు లేని నిరుపేదలు ఉన్నారని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ భూమి ఉన్నందున్న వెంటనే పేదలకు అందించే ఏర్పాట్లు చేయాలని కోరారు.అదే విధంగా ఆక్రమణ లో ఉన్న ప్రభుత్వ భూమి ని స్వాధీనం చేసుకోవాలని కోరారు.గతం ప్రభుత్వం హాయంలో గ్రామంలో వేసిన సీసీ రోడ్లు నాణ్యత ప్రమాణాలు లోపించి పగుళ్లు ఏర్పడ్డాయని, వెంటనే విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా గ్రామంలో ఎన్నో ఏళ్లగా రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న రోడు కు సీసీ రోడు మంజూరు చేయాలని కోరారు.

## పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పదవ తరగతి విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం అల్పాహారాన్ని అందించారు. వియ్యం బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంవత్సరాంతర పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం సహకారంతో అల్పాహారం పంపిణీ చేశారు. విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, అధ్యాపకులకు ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ, ఆర్యవైశ్య సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, నాగు బండి శ్రీనివాసరావు, చవ్వా మాధవరావు, నాళ్ళ సురేష్ బాబు, ఉపాధ్యాయులు వనమా నాగేశ్వరావు, వివి రామారావు, సైదారావు సుభాని, వెంకయ్య, డి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## అసమానతలు లేని విద్య కల్పించడం ప్రభుత్వ బాధ్యత

**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్**

అసమానతలు లేని విద్య ప్రజల హక్కు అది కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జి.మల్లయ్య తెలిపారు.ఫిబ్రవరి 11,12 తేదీలలో ఖమ్మం నగరంలోని నయబజార్ పాఠశాల మైదానంలో నిర్వహించబోయే టిపిటిఎఫ్ ద్వితీయ రాష్ట్ర విద్యా,వైజ్ఞానిక మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ కూసుమంచి మండలంలోని పలు పాఠశాలలను సంఘం సభ్యులతో కలిసి సందర్శించారు.జిల్లా బాధ్యులు రాంకోటి మాట్లాడుతూ విద్యారంగంలో వివిధ అంశాలపై మాట్లాడటానికి వక్తలు ప్రొఫెసర్లు బుర్ర రమేష్,హరగోపాల్, లక్ష్మీనారాయణ,కాశీ%శీ%, హేతువాద రచయిత్రి చందనాచక్రవర్తి,పోటు ప్రసాద్ హాజరవుతారని వెల్లడించారు.ఉపాధ్యాయ మిత్రులు చైతన్యమై పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సెలర్ నరసింహారావు,మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు దేవేందర్,శంకర్,సభ్యులు భద్రు,జ్యోతి పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె : నిమ్మటూరి

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో బాగంగా ఫిబ్రవరి16న దేశ వ్యాప్త సమ్మె చేయనున్నట్లు ఏ.ఐ.టి.యూ.సి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నిమ్మటూరి రామకృష్ణ తెలిపారు.మంగళవారం మండలంలోని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె నోటీసును మండల విద్యాశాఖ అధికారికి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా లక్షలాది మంది విద్యార్థులకి మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికుల శ్రమను కేంద్ర ప్రభుత్వం గుర్తించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరచి మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను గుర్తించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , అప్పటి వరకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునుసరిస్తూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులకు భారంగా మారిన కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని, వంటగ్యాస్ ప్రభుత్వమే ఇవ్వాలని, కార్మికులకి ఈ.ఎస్.ఐ ,పి.ఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యూ.సీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి బసవయ్య ,తెలగారపు రామారావు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ నాయకురాలు మహాదేవ లక్ష్మి, జే వెంకటలక్ష్మి, ఎస్.కె రహీమున్నీసా, పూచి సీత, సక్కుబాయి, శ్రీలక్ష్మి, పుట్ట రాఘవమ్మ ,అనసూర్య, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యుడు గోపి మృతి

**ఆ కుటుంబానికి 1’85,000 వేలు ఆర్థిక సాయం అందించిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సభ్యులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల ఫోటో%డ%వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోనేలకొండపల్లి మండల అసోసియేషన్ సభ్యులు కోరట్లగూడెం గ్రామానికి చెందిన వరికుప్పల గోపి ఇటివల ప్రమాదం లో మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు 1,85,000 రూపాయలు కుటుంబ భరోసా చెక్కును అసోసియేషన్ బాద్యులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫోటో %డ% వీడియో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫోటో%డ%వీడియో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె.హుస్సేన్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కుటుంబ భరోసా చేరడం వలన వారి కుటుంబానికి భరోసాగా ఉంటుందని అన్నారు.దురదృష్టశాస్తు ప్రమాదంలో మరణిస్తే ప్రతి ఫోటో గ్రాఫర్ వీడియో గ్రాఫర్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన తెలిపారు.గాయపడిన ఫోటోగ్రాఫర్ కూడా ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు.ఇలాంటి పథకం రాష్ట్రంలో ఏ యూనియన్ కూడా అమలు చేయడం లేదు అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేములూరి నాగరాజు,జిల్లా కార్యదర్శి మద్రేల నాగేశ్వరావు,జిల్లా కోశాధికారి ఆర్కె బాబాయ్(కె.శ్రీనివాసరావు)జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రీపోతుల సత్యనారాయణ,ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మల్లెల వీరన్న, తిరుమలయపాలెం మండల అధ్యక్షులు శంకర్, కూసుమంచి మండల అధ్యక్షులు శ్రీకాంత్,నేలకొండపల్లి మండలం అధ్యక్షులు గోలుసు ఆంజనేయులు,మండల కార్యదర్శి కొమ్మూరి నరేష్,కోశాధికారి వల్లాల ఉపేందర్,దండా సత్యనారాయణ,దండా శీను,కొత్తకొండ వెంకటేశ్వరరావు,సిద్దల శ్రీనివాసరావు,రామగిరి రవి, పొట్టబజర అదం, అచ్చిబాబు,మౌలానా, పొట్టపెంజర నరేష్,రమేష్, సుబ్బారావు,నాగిరెడ్డి,చారి పాల్గొన్నారు.



# నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన విజయవంతం చేయండి..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండల పలు గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తొలుత ఉదయం 10 గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. కూసుమంచి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలోని బురేన్ గుట్ట తండా టూ గోరిలపాడు తండా వరకు, రాజుపేట, పెరికసింగారం, ఆర్ అండ్ బీ రోడ్డు టూ గోరిలపాడు తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారన్నారు. అదేవిధంగా కూసుమంచిలో హెరీమియోపతి వైద్యశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన, లింగారం తండా గ్రామ పంచాయతీ భవనం శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు. సాయంత్రం 5 గంటల నుంచి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పొంగులేటి అందుబాటులో ఉంటారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి తెలిపారు. కావున మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన విజయవంతం చేయడానికి పాలేరు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసుమంచి మండలంలోని ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హెూమ్ కు ప్యూరిఫైయర్ వితరణ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)సోమవారం గ్రామం న్యూ లైఫ్ చిల్డ్రన్ హెూమ్ ఆశ్రమం నందు తోటకూర కోటయ్య జ్ఞాపకర్థం కుమారులు శ్రీనివాస్, రమేష్ కుమార్తె స్వరూప వాటర్ ప్యూరిఫైయర్, పిల్లలకు బ్లాంకెట్స్ అందించి, భోజనాలు ఏర్పాటు చేశాని నిర్వాహకులు సుధా లాజరస్ ఒక ప్రకటనలో తెలిపారు . వారు పిల్లలతో కొంత సమయం గడిపి వారితో కొన్ని విషయాలను పంచుకున్నారు. పిల్లలు శ్రద్ధగా చదువుకోవాలని మంచి అలవాట్లు అలవర్చుకోవాలని జీవితములో మంచి స్థాయిలో ఉండాలని పెద్దలను ఉపాధ్యాయులను గురువులను గౌరవించాలని కోరారు. చిల్డ్రన్ హెూమ్ ఆశ్రమానికి తమ వంతుగా ఎల్లప్పుడూ సహకారము అందిస్తామని తెలిపారు. న్యూ లైఫ్ ఆశ్రమాన్ని నడిపిస్తున్న సుధా లాజరస్ మాట్లాడుతూ మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని పిల్లల భవిష్యత్తు విషయమై అందరము కలిసి మంచి లైఫ్ను మంచి ఎడ్యుకేషను అందిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవ కర్త రామణ అచ్యుత్, సుగుణ, మురళి వెంకట, ఉపాధ్యాయులు సాంబ చారి, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న స్వర్ణమ్మ, సుధాకర్ వాలంటీర్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అల్పాహారం అందించిన మాజీ జడ్పీటీసీ బొర్రా ఉమాదేవి.



**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

విద్యార్థుల సమయాన్ని సద్వినియోగం చేసుకొని చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని మాజీ జిల్లా పరిషత్ ప్రాథమిక సభ్యురాలు బొర్రా ఉమాదేవి. మంగళవారము ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో జరిగిన అల్పాహార కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థులకు ఈత బోధించి తమ కుటుంబం ద్వారా విద్యాభివృద్ధికి ఎంతటి సహకారానైనా అందిస్తామని తెలుపుతూ 10వ తరగతి విద్యార్థులకు పనుల్లో ఎగ్జామ్ పూర్తి అయ్యేవరకు ఆగు ఖర్చుకు 16,000రూ” పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవ్ కు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సమక్షంలో అందించారు రానున్న కాలంలో ఇలాంటి సహకారాన్ని కొనసాగించాలని అల్పాహారం కు అయ్యే ఖర్చులు అందించిన దుగ్గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒక రూపుదిద్దుకోవటానికి 1970. 80 దశ కాలంలో ఆనాటి గ్రామ పెద్దలు వైరా మండల పరిషత్ తొలి అధ్యక్షులు భద్రయ్య ముఖ్య కారుకులు అని గతంలో సర్పంచిగా పనిచేసిన వెంకటేశ్వర పద్మావతి కూడా వైరాలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అభివృద్ధిలో అధికార యంత్రంగాన్ని వ్యక్తిగతంగానో పాల్పంచుకొని ఉన్నారని ఈ కుటుంబానికి చెందిన రాజశేఖర్ ఉమాదేవి కూడా ఇదే బాటలో నడవటం విద్యాపై వారికి ఉన్న అభిలాష తెలియజేసింది అన్నారు పాఠశాల ఉపాధ్యాయుడు దొడ్డ వరప్రసాద్.ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ మాధవరావు చంద్రశేఖర్ రామకృష్ణ రఫీ నర్సిరావు తులసి సీతారామారావు భాస్కరరావు రోజా మేరీ నేలవేణి కవిత అనితా దేవి పద్మావతి పాల్గొన్నారు

# చేపపిల్లల పెంపకం పై మత్స్యకారుల శిక్ష

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

చేపల పెంపకంలో మెరుగైన యాజమాన్య పద్ధతుల మూడు రోజుల నైపుణ్య అభివృద్ధి శిక్షణ మంగళవారం విజయవంతంగా ముగిసింది.పాలేరులోని పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ఆర్థిక సహకారంతో తెలంగాణ మత్స్య కారులకు జరుగుతున్న ఈ శిక్షణలో ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ ,సూర్యాపేట, వనపర్తి, మెదక్, నల్లగొండ,మహబూబాబాద్,కామారెడ్డి జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు.ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త,హెడ్ డాక్టర్ ఎం.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ చేప పిల్లలు ఎంపిక చేసుకునేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలంగాణ మత్స్యకారులకు వివరించారు. మత్స్య శాస్త్రవేత్త పి.శాంతన్న మాట్లాడుతూ చేపల మేత తయారీకి కావలసిన ముడి పదార్థాలు వాటి యొక్క మాంసాకృతుల విలువలు, మేత తయారీ, తయారీలో మాంసాకృతుల శాతం బయోమాస్ క్యాలిక్యులేషన్, ఫీడింగ్ రేషియోల గురించి తెలిపారు. సీడ్ ప్యాకింగ్,చేప పిల్లల రవాణా మెలకువలు పై జి. శ్రీనివాసరావు,భౌతిక,రసాయనిక నీటి నాణ్యత ప్రమాణాలు,యాజమాన్యం పద్ధతుల పై బి.రవీందర్ సూక్ష్మంగా వెల్లడించారు.



# అందరి కృషి ఫలితమే ఇందిరమ్మ రాజ్యం

## ఇచ్చిన గ్యారెంటి పథకాలపై సందేహాలు వద్దు..ఎం ఎల్ ఏ రాందాస్ నాయక్

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

ఎందరో మహానుభావులు త్యాగపలితంగా వచ్చిన తెలంగాణలో టి ఆర్ ఎస్ ప్రభత్వం ఏర్పడిన సమయంలో 17500 కోట్లు మిగులు బడ్జెట్ కాస్త తొమ్మిదిన్నర పరిపాలనలో లోటు బడ్జెట్ చూపి రాష్టాన్ని బ్రష్టుపట్టించారని వైరా నియోజక వర్గ ఎం ఎల్ ఏ మాలోతు.రాందాస్ నాయక్ అన్నారు.మండలంలోని తుమ్మలపల్లి,తీగలబంజర గ్రామాలలో సర్పంచులు కమటాల.రేణుక,ఎస్కె.అబ్దుల్ భీ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల పల్లెధవాఖాన,సి సి రోడ్ల ప్రారంభోత్సవాలు,శంఖుస్థాపణలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎం ఎల్ ఏ రాందాస్ నాయక్ చేతుల మీదగా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో దగాపడ్డ ప్రజలు ఎన్నికలో ఆలోచించి బీఐ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కూటమిగా ఆలోచించినన్ను గెలిపించారని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరికి ఋణపడివుంటానన్నారు.గెలిచిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన అసెంబ్లీ మొదటి సమావేశంలో ఉన్నత అధికారులు ఇచ్చిన లెక్కలు చూస్తే 17500 కోట్లు మిగులు ఉన్న రాష్టం టి ఆర్ ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు లోటు బడ్జెట్ (అప్పులు) చూపించారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధనకై ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం వల్ల తెలంగాణ వచ్చిందని,భారత దేశం సరోముఖ అభివృద్ధి కోసం పనిచేసిన ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారన్నారని గుర్తు చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో అందరికి మేలు జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు జరిగిద్దని జిల్లా నలుమూలల ఉన్న ప్రజా సమస్యలను డిప్యూటీ సి ఎం మల్లు.బట్టివిక్రమార్కు,రెవిన్యూ మంత్రి పొంగిలేటి.శ్రీనివాస రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు నేతృత్వంలో అరుహులై ప్రతి ఒక్కరికి అందిస్తామని తెలిపారు.గ్రామస్తుల కోరిక మేరకు తనకు వచ్చిన ఎం ఆర్ గి ఎస్ 2కోట్లు,ఎం ఎల్ ఏ కోటలో వచ్చిన 2 కోట్ల రూపాయలను దవాఖాన( హెల్త్ సెంటర్)లకు సీసీ రోడ్లు,ప్రహరీ గోడలకు నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గొర్రెల పెంపకం దారుల సహక సంఘం సభ్యులు సభ స్థలం వద్దకు చేరుకొని గొర్రెల యూనిట్ల మంజూరు కోసం సంఘం అధ్యక్ష కార్యదర్శి రొంటే.రామారావు,చింతల.నరసింహారావు ఆధ్వర్యంలో ఎం ఎల్ ఏ కు వినతి పత్రం అందించారు.గత ప్రభుత్వం రెండో విడత గొర్రెలు అందిస్తామని చెప్పితే డీడీ లు తీసామని సుమారు రెండు ఎడ్లు కావచ్చిన ఇంతవరకు లబ్ధిదారులకు యూనిట్లు ఇవ్వలేదని వడ్డీ రూపంలో కోట్ల రూపాయలు నష్టపోయామని ఆవేదన వ్యర్థం చేశారు.స్పందించిన ఎం ఎల్ ఏ మీ సమస్యలు ప్రభుత్వానికి తెలుసని ముఖ్యమంత్రి దృష్టికి తీసుక పోయు పరిష్కరించుటకు తన వంతుకృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పంచాయతీ భావన నిర్మాణం కోసం స్థలం ఇచ్చిన దాత,హెల్త్ సెంటర్ స్థల దాత,ఎర్ర.శ్రీనివాసరావు, బోనెపల్లి.జోగయ్య కుటుంభం సభ్యులను అభినందించి శాలువలతోసన్మానిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గోసు.మధు,తహశీల్దార్ తఫజుల్ హుస్సేన్,పంచాయితీ రాజ్ డీ ఈ వెంకట రెడ్డి,ఎంపీడీఓ మహాలక్ష్మి,ఆత్మకమిటి చైర్మన్ కోసూరి.శ్రీను,డాక్టర్ రాజేష్,ఏ ఈ రమేష్,ఎంపిటిసి సభ్యులు అనుమోలు.కృష్ణార్జున్ రావు,కార్యదర్శి సీతరామ రెడ్డి,ఉపసర్పంచ్ ఇజ్జగాని.సత్యనారాయణ,నాయకులు సూరపల్లి.రామారావు,వడ్డే.నారాయణరావు,రాంపూడి.రోశయ్య,గుమ్మ.రోశయ్య ,గుండ్ల.కొటేశ్వరావు,మూడ్.సిద్దునాయక్,కొల్లిపాక.వెంకటేశ్వర్లు,బండారు.శ్రీన ు,సాంబయ్య,జోగు.అర్జున్,ఏ ఎన్ ఎం లు అంగన్వాడీ కార్యకర్తలు,వార్డు నెంబర్లు పాల్గొన్నారు.

## గుంపెళ్ళగుడెంలో చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

## స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు



**సింగరేణి(కారేపల్లి జనవరి 30)**

వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ మంగళవారం కారేపల్లి మండలంలో పర్యటించారు.ఆయనకు బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు. గుంపెళ్ళగూడెంలో మాజీ ఎమ్మెల్యే అభిమాని బానోత్ వీరన్న(చక్రం) కుమార్తెలు పూజిత, సోనీ ల చెవుల కుట్టు వేడుకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బానోత్ అశోక్ కుమారుడు అయాన్స్‌నాయక్ పుట్టిన వేడుకలో పాల్గని దీవెనలు అందజేశారు. కారేపల్లిలో బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షురాలు, సీతారామ హెూటల్ యాజమాని పప్పుల నిర్మలను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్,వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,ఆత్మకమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల బీఆర్ఎస్ మాజీ ప్రధానకార్యదర్శి అజ్మీర వీరన్న,మండల కోఆప్షన్ ఎండీ.హనీఫ్,సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, బానోత్ కుమార్,సోసైటీ డైరక్టర్లు మర్సకట్ల రోషయ్య, దేగల ఉపేందర్, నాయకులు భూక్య రాంకిషోర్,బానోత్ కోటి,గుగులోత్ హారు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా ఉండి అభివృద్ధి చేద్దాం

## వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యే

## చేతులమీదిగా అభివృద్ధి పనులు ప్రారంభం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

నియోజకవర్గంలో కలిసి కట్టుగా ఉండి పంచాయతీలను అభివృద్ధి చేసుకుందామని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండలంలోని వెంకిట్యాతండా, భజ్యాతండా, పాతకమలాపురం పంచాయతీలలో అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్బంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ అందరు కలిసి ఉంటే అభివృద్ధి బాధ్యత తానుతీసుకుంటానన్నారు. ఏమి అభివృద్ధి కావాలో అడగింటి చేసే చూపుతానంటూ ప్రజలను హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యాలయ భవనాలకు దాతలు స్ధలాలు ఇవ్వటం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా స్థల దాతలను సన్మానించారు.

ఎమ్మెల్యే చేతులమీదిగా అభివృద్ధి పనులు ప్రారంభంకారేపల్లి మండలంలోని వెంకిట్యాతండాలో పీఎంఏఏజీవై నిధులు రూ.13 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. భజ్యాతండా, పాతకమలాపురంలో ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులు ఒకొక్కటి రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు కారేపల్లిలోని నిర్మల హైస్కూల్‌లో స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని విద్యార్థుల గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మాలోత్ శకుంతలకిషోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత ఆలయచైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సర్పంచ్‌లు బానోత్ భూలి, బానోత్ సంధ్యారాందాస్, గుగులోత్ పద్మామంగ్యా, ఎంపీటీసీలు దారావత్ పాండ్యానాయక్, భూక్యా సోనిజామ్లా, సీఐ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై పుష్పాల రామారావు, ఆర్ఐ సామినేని నర్సింహరావు, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, కాంగ్రెస్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురావు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రాంమ్మూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి



వీరప్రతాఫ్(టోనీ), నాయకులు మల్లెలనాగేశ్వరరావు, గుగులోత్ భీముడు, దారావత్ భద్రునాయక్, కోటి అప్పారావు, బోడా సెట్‌రాం, దారావత్ వినోద్, నునావత్ సాయికిరణ్, గుగులోత్ హర్షానాయక్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుమందు దుకాణాల ఆకస్మిక తనిఖీ

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

రైతులకి నకిలీ మందులు,ఎరువులు అమ్మితే సంబంధిత దుకాణాల డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర అన్నారు.మండలంలోని జక్కేపల్లి,చేగొమ్మ,కూసుమంచి గ్రామాల్లోని ఎరువులు,పురుగు మందుల దుకాణాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.వ్యవసాయ శాఖ నూతనంగా ప్రవేశ పెట్టిన ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టం అనే యాప్ ద్వారా ఎరువుల దుకాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులకు సంబందించి పిఓఎస్ మిషన్,స్టాక్ రిజిష్టర్, గోడౌన్ లోని స్టాక్ వివరాలను తనిఖీలు నిర్వహించారు.ఓ ఫారంలను,పి.సీలను లైసెన్సులలో పొందుపరచి,స్టాక్ బోర్డులను నిర్వహించి,రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇచ్చి వారి సంతకం తీసుకోవాలని డీలర్లకు సూచించారు.ప్రతివారం ఈ యాప్ ద్వారా మండల వ్యవసాయ అధికారి 10,ఏడీఏ 10 దుకాణాలను తనిఖీ చేస్తారని తెలియజేశారు.కాలం తీరిన పురుగు మందులను వేరు చేసి ఉంచి స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రామడుగు వాణి,డీలర్లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు కస్తూరి పౌండేషన్ స్టడి మెటీరియల్ పంపిణి...

**సింగరేణి(కారేపల్లి జనవరి 30)**

సింగరేణి ఎస్సై పుష్పాల రామారావు చొరవతో కస్తూరి పౌండేషన్ మంగళవారం కారేపల్లి హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసింది. గతేడాది సైతం ఎస్సై పుష్పాల రామారావు ఆధ్వర్యంలో కారేపల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వటంతో దాని ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ఈక్రమంలో ఈ ఏడాది సైతం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈసందర్బంగా ఎస్సై మాట్లాడుతూ పరీక్షల కాలం వచ్చిందని, పరీక్షలంటే భయం, ఒత్తిడి లేకుండా విద్యార్థులు ప్రశాంతంగా పాఠాలను పునశ్చరణ చేయాలని సూచించారు. ఒత్తిడి జయించినప్పుడే విజయం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులకు స్టడీ మెటిరిల్ అందజేసిన కస్తూరి పౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కటినమైన చర్యలు తప్పవు

## – సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య వెల్లడి

**కల్లూరు సూర్య న్యూస్ జనవరి (30) :**

18 సంవత్సరాల లోపు పిల్లలు వాహనాలను నడపడం వలన వారి ప్రాణానికి , తోటి రోడ్డు వినియోగదారుల ప్రాణాలకు ముప్పేనని తెలియజేస్తూ, ఒక వేళ వాహనాలను నడిపినట్లైతే మైనర్లపైన అదేవిధంగా వారి తల్లిదండ్రుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని , సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం వెంకట పుల్లయ్య హెచ్చరించారు.మంగళవారం రోడ్డు భద్రతా మహోత్సవాలలో భాగంగా, కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయురాలు నివేదిత ఆధ్వర్యంలో రహదారి ,భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలకు గురి కారణాలను, తద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోయిన లేదా అంగవైకల్యం చెందిన ఆయా కుటుంబాలలోని కుటుంబ సభ్యుల మనోవేదన అంతులేనిదని ఆయన తెలియజేశారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టి , వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని, అదే విధంగా రోడ్డు మీద ప్రయాణించే తోటి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని , ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణించేవారు హెల్మెట్, తప్పకుండా ఉపయోగించాలని,కారులో ప్రయాణించే వారు తప్పకుండా సీట్ బెల్ట్ ను పెట్టుకోని విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని , ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా సెల్ ఫోన్ మాట్లాడుతూ,మద్యం మత్తు, నిద్ర మత్తులో అలసటతో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మానసిక పరిస్థితి తను నడుపుతున్న వాహనంపై నియంత్రణ కోల్పోయి, రోడ్డు ప్రమాదాలకు కారకుడై తనతోపాటు తోటి రోడ్డు దారుల విలువైన ప్రాణాలను బలి తీస్తున్నారని తద్వారా తమ కుటుంబముతో పాటు ఇతరుల కుటుంబ సభ్యులకు తీరని లోటు మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూల



మలుపుల వద్ద వేగం తగ్గించే హారన్ ఉపయోగించాలని, ఇరుకు వంతెన మీద ఓవర్టేక్ చేయరాదని , ఆయన వాహన దారులకు చూసించారు. ఓవర్టేక్ చేయునప్పుడు, రోడ్డు ఒక వైపు నుండి మరొకవైపుకు దాటునప్పుడు ,మిగిలిన వాహనాలు వేగాలను గమనిస్తూ ,అప్రమత్తంగా ఉండి ప్రమాదాలకు ఏమాత్రం ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, తెలియజేశారు. అతివేగంతో వాహనాలు నడపడం చాలా ప్రమాదం అన్నారు, ఒక వ్యక్తి ప్రమాదం వలన చనిపోతే ఆ కుటుంబానికే కాకుండా దేశానికి మానవ వనరుల రూపంలో ఎంతో నష్టం జరుగుతుందన్నారు. పాద చారులు, సైకిల్లు తొక్కేవారు కూడా రోడ్డు ప్రమాదాలకు కారుకులవుతున్నారని, అందువలన రోడ్డుమీద ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులచే రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఎంతో విలువైన సమాచారం అందించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి వెంకట పుల్లయ్య ని శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాంగణ నియామకాలలో 43 మంది యస్.బి.ఐ.టి విద్యార్థుల ఎంపిక

**ఖమ్మం సూర్య ప్రతినిధి**

ప్రముఖ బహుళజాతి కంపెనీ టెక్ మహేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 43 మంది విద్యార్థులు సర్వీ డెస్క్ టెక్నీషియన్ ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వీరికి సంవత్సరానికి 3 లక్షల రూపాయల వేతనం లభిస్తుందని వెల్లడించారు. తమ కళాశాల విద్యార్థులు ప్లేస్మెంట్లు సాధించేందుకు ఇన్ఫోసిస్, ఐటిసి అకాడమీ వంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి విద్యార్థికి విద్య తో పాటు పలు రంగాలలో తమ కళాశాలలో శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ యాజయాన్యం విద్యార్థులపై చూపుతున్న శ్రద్ద వల్ల రికార్డు స్థాయిలో ప్లేస్మెంట్స్ సాధించడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు జరిగిన ప్రాంగణ నియామకానికి మొత్తం 150. మంది విద్యార్థులు హాజరవ్వగా రెండవ దశకు 67 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని తెలిపారు. వీరిలో 43 మంది విద్యార్థులు ఉద్యోగాలకి తుది అర్హత సాధించారని వివరించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటికే 92 మంది యస్.బి.ఐ.టి విద్యార్థులు వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్స్ సాధించారని వివరించారు.కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్కుమార్ మాట్లాడుతూ టెక్ మహేంద్ర వంటి ప్రఖ్యాతి గాంచిన కంపెనీ యస్.బి.ఐ.టి కళాశాలలో ప్రాంగణ నియామకాలు జరపటం గర్వకారణం అని, కళాశాల విద్యార్థులందరికి ఉద్యోగాలు కల్పించడమే యాజమాన్యం ధ్యేయం అని, ఇదే ఒరవడితో మరిన్ని నియామకాలు త్వరలో చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో టెక్ మహేంద్ర ఆర్.యమ్.జి. మేనేజర్ జి. డైలిస్ మార్వింగ్, హెచ్.ఆర్. ఎగ్జిక్యూటివ్ యస్.కె. ఖాసిం, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాఎఎ కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాఎఎ జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారం టిఆర్వికెయస్ తోనే సాధ్యం

## రాష్ట్ర స్థాయి సమావేశానికి తరలి వెళ్లిన జిల్లా నేతలు

**ఖమ్మం సూర్య ప్రతినిధి**

విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం బిఆర్ఎస్ పార్టీ అనుబంద తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం(టిఆర్ఎస్ కె వి)తోనే సాధ్యమని,దీనిలో భాగంగా ఇప్పటికే పలు సమస్యలను సంఘ రాష్ట్ర,జిల్లా నాయకుల సహకారం తో అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ ఉపేందర్, యు.శ్రీనివాస్ తెలిపారు.మంగళ వారం హైదరాబాద్లో జరగనున్న సంఘం రాష్ట్ర స్థాయి సమావేశానికి జిల్లా నుండి నాయకులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో టిఆర్వికెఎస్ కార్మికులకు ప్రతీ సందర్భంలో నూ అండగా నిలుస్తూ వస్తుందన్నారు.ఈ నేపథ్యంలో పలువురు కార్మికుల ప్రమోషన్ల ,ట్రాన్స్ఫర్ ల విషయమై అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు.అదేవిదంగా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ ను చర్చించేందుకు హైదరాబాద్లో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సంఘం ఆధ్వర్యం లో రూపొందించిన డైరీ ని బిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటిఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ల చేతుల మీదుగా ఆవిష్కరించనున్న ట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు విచ్చేసి న నాయకులు, కార్యకర్తల కు వారు ఈ సందర్భ%శీ%గా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ఎస్. కె.షరీఫ్ మియా, నాయకులు రమేష్, నాగేశ్వర రావు, తిరుపతి రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఎస్‌హెచ్‌వోగా భాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు



**ఖమ్మం సూర్య ప్రతినిధి**

ఇటీవల జారీ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ల బదిలీ ఉత్తర్వుల నేపథ్యంలో మంగళవారం ఎస్ హెచ్ వో గా భాధ్యతలు స్వీకరించిన ఖమ్మం వన్ టౌన్ సిఐ ఉదయ్ కుమార్, ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకృష్ణ, ఖమ్మం త్రీ టౌన్ సిఐ రమేష్, ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ సిఐ భానుప్రకాశ్,సత్తుపల్లి సిఐ కిరణ్, సీసీయస్ సిఐ సత్యనారాయణ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా భాధ్యతలు స్వీకరించిన సిఐలకు పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ



ఖమ్మం : గట్ట సెంటర్ ఎన్ఎస్పి రోడ్ ప్రాంతంలో ఉన్న రోటరీ క్లబ్ లింబ్ సెంటర్లో నిరుపేదలకు ఉచితంగా పది (10) మందికి కృత్రిమ పాదాలు మరియు వీల్ చైర్ లు , వాటర్ ఫిల్టర్ ను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ టి ఎన్. డా" బూసిరెడ్డి శంకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ గవర్నర్ – 3150 పాల్గొని ఖమ్మం రోటరీ క్లబ్ లింబ్ సెంటర్ ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు . రోటరీ క్లబ్ అధ్యక్షులు కోటేరు వెంకటరెడ్డి , కార్యదర్శి పి.ముత్తయ్య క్లబ్ కార్యక్రమాలను మరియు రాష్ట్రంలో రోటరీ చేయుచున్న సేవలను వివరించారు . ఈ సందర్భంగా కాళ్ళ పాపారావు , దొడ్డపనేని సాంబశివ రావు , మేకల బిక్షమయ్య , నూతన అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ , పాలడుగు నాగేశ్వరరావు , సుధాకర్ , భార్గవ్ తదితరులు ఈ రోటరీ లింబ్ సెంటర్ ద్వారా ఇప్పటివరకు 2000 మందికి కృత్రిమ పాదాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు . అనంతరం వచ్చిన అతిధిని ఘనంగా శాలవాతో సత్కరించారు .

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

**ఖమ్మం సూర్య ప్రతినిధి**

మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గోళ్ల రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో గాంధీచౌక్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ సందర్భంగా గోళ్ల రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో చేసిన పోరాటం ఈనాటి యువకులు ఆదర్శంగా తీసుకొని దేశం అభివృద్ధి కోసం తమ వంతుగా కృషి చేయాలని అన్నారు . అదే ఆ మహనీయుని కి మనం ఇచ్చి ఘనమైన నివాళి అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ గౌరవ సలహాదారులు వేములపల్లి వెంకటేశ్వరరావు , అవపా కృష్ణమూర్తి , ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు మాశెట్టి వరప్రసాద్ , వర్కింగ్ ప్రెసిడెంట్ బూర్లె పుల్లారావు , ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటుపల్లి దివాకర్ గుప్తా , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గం నుండి రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం , ఎర్రం రామకృష్ణ , ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం నుండి కోడుమూరు మోహన్ రావు , తుమ్మనపల్లి రవీందర్ ,సూర్యనారాయణ పాల్గొన్నారు

